# కుట్ర

-రంగనాయకమ్మ



కోర్టు జనంతో కిటకిటలాడుతోంది.

ఆ రోజు, విప్లవకారుల కేసులో తీర్పు చెపుతారు. ప్రభుత్వాన్ని కూలదొయ్యాలనే కుట్రతో ఆరుగురు విప్లవకారులు రకరకాల పుస్తకాలు రాశారనీ, రకరకాల ఘోరాలు చేశారనీ, వారి మీద కేసు!

ఆర్నెల్లు నడిచింది కేసు.

విప్లవకారులు తమ తరుపు వాదన కోసం ఒక్కొక్కరూ వందేసి పేజీల స్టేట్‌మెంట్లు చదివారు కోర్టులో!

ప్రభుత్వం తరుపున ప్రాసిక్యూషన్ లాయరు విజృంభించి వాదించాడు, వారం రోజులు. అతని వాదన చాలా బలంగా వున్నట్టు కనపడింది కోర్టు వాతావరణంలో.

విప్లవకారులకు పెద్దపెద్ద శిక్షలు పడొచ్చునని జనం విచారపడుతూ చెప్పుకుంటున్నారు.

అయినా, జనాల మొహాల మీద ఒక ఆశేదో తారట్లాడుతోంది. జడ్జీ మంచివాడని, శిక్షలు వెయ్యడనీ, వేసినా నెలో నెలన్నరో వేసి వొదిలేస్తాడనీనూ.

ఆ మాటా నిజమే. జడ్జీ మంచివాడే. ఆ జడ్జీ దగ్గిరికి రావలసి వొచ్చినప్పుడే పోలీసులకు నడుములు విరిగాయి. ఆ జడ్జీతో వాళ్ళకి రోజూ లక్ష తలబొప్పెలు కడుతూ వుంటాయి.

ఆ జడ్జీ 'ప్రజల మనిష'ని అందరికీ బాహాటంగా తెలిసిన విషయమే. ఆయన విప్లవ రాజకీయాల్లో బాగా ఆసక్తి వున్నవాడు. వయసులో చాలా పెద్దవాడు. అన్ని రకాల సాహిత్యమూ, శ్రద్ధగా చదివినవాడు. 'చట్టం' మీద గాక 'న్యాయం' మీదగౌరవాభిమానాలున్న వాడు. లంచాలకీ, సిఫార్సులకీ, కీర్తనలకీ ఎన్నడూ లొంగని వాడు. అందుకే పోలీసులకు పెద్ద తలనొప్పి ఆయనతో.

ఆయన తీర్పులిచ్చిన కేసుల్లో గొప్ప గొప్ప చారిత్రాత్మకమైన కేసులున్నాయి.

ఒక పేద తల్లి పిల్లల్ని నూతిలోకి తోసి తనూ వురికిన కేసులో, పిల్లలు చచ్చిపోయి తల్లి బతికింది. ఆ తల్లిని పోలీసులు కోర్టుకు లాక్కొచ్చి, పిల్లల్ని చంపినందుకు తల్లికి వురిశిక్ష వెయ్యాలని వాదించారు.

కానీ, ఈ జడ్జి ఆమెను విడిచి పెట్టి, తన జడ్జిమెంట్‌లో ప్రభుత్వాన్ని నిర్మొహమాటంగా తిట్టిపోశాడు- ''ఒక తల్లి, తిండి పెట్టలేక తన పిల్లల్ని చంపుకున్నదంటే అలాంటి పరిస్థితులు కల్పించిన ప్రభుత్వానికి వెయ్యాలి గానీ వురిశిక్ష, ఆ తల్లికికాదు'' అని తన తీర్పుతో పోలీసుల మొహం మీద కొట్టాడు. ''ప్రభుత్వాన్ని తొయ్యాలి గానీ నూతిలోకి, నువ్వెందుకు పడ్డావమ్మా'' అని ఆమెని మందలించి వదిలేశాడు.

దొంగతనాలు చేసే పేదవాళ్ళందర్నీ ఆయన రెండో ఆలోచన లేకుండా విడిచిపెట్టేస్తూ వుంటాడు - ''చేసుకోడానికి పనులు దొరికితే ఎవరు మాత్రం దొంగతనాలు చేస్తారయ్యా పగలు పనిచెయ్యడం కన్నా రాత్రులు పనిచెయ్యటం ఎంత ఇబ్బంది! నిద్రా వుండదు, పాడూ వుండదు. పాపం వాళ్ళు నిద్ర మానుకుని రాత్రులు తిరుగుతున్నందుకైనా జాలి పడండయ్యా! లక్షలూ, కోట్లూ దోచుకునే పెద్దవాళ్ళని పట్టుకోవాలి గానీ, ఏదో చిన్న రొట్టెముక్కా, గుప్పెడు నూకలూ, వుప్పూ, పప్పూ తీసుకునే వాళ్ళమీదా మీ ప్రతాపం'' అని పోలీసుల్ని చివాట్లేసి, వొదిలేసిన దొంగలతో- ''పొండయ్యా! పోయి హాయిగా నిద్రపోండి. నిద్ర చాలకపోతే జబ్బు చేస్తుంది. ఆ పనేదో పగలు చూసుకోరాదూ తిండి లేకపోతే పనులు చూపించమని ప్రభుత్వంతో పోట్లాడాలి గానీ, ఇదేం పని మీకు దేశంలో వున్న సిరిసంపదలన్నీ మీ పేదలు సృష్టించినవే. వాటిని తీసుకోడానికి అడ్డదారులెందుకు మీకు'' అని వాళ్ళని మెత్తగా మందలించి వొదిలేస్తూ వుంటాడు.

పేదవాళ్ళని అన్యాయంగా ఇరికించిన కేసులు ఆయన ముందుకు వొస్తే మాత్రం వాళ్ళా కేసుల్లోంచి బైటపడిపోయారన్న మాటే. పోలీసులు ఎంత అత్యద్భుతంగా కేసులు అల్లి పట్టుకొచ్చినా, ఆయన నిమిషాల్లో వాటిలో వైరుధ్యాలు కనిపెట్టేసి నిజం బైటికి తీసేస్తాడు.

ఆడవాళ్ళ విషయంలో కూడా ఆయనకి ప్రత్యేక శ్రద్ధ. భార్యాభర్తల కేసులు ఆయన దగ్గిరికి వొచ్చాయంటే భర్తలు చచ్చారన్న మాటే. భర్తలు చేసే ఎంత చిన్న తప్పుకైనా సరే, భర్తలకి ఉరి శిక్షలు వేసెయ్యడానికి ఆయన మహా వుత్సాహపడుతూ వుంటాడు. భర్తలందరూ ఆయన తీర్పుల్లో సుబ్బరంగా ఓడిపోయి

## పారిభాషిక పదాలు

వ్యక్తుల అభీష్టాలు, అభిరుచులు అనుక్షణం తమ మాటల్లో వ్యక్తం అవుతాయనడానికి ఉదాహరణగా దీనిని చెప్పవచ్చు. వ్యాకరణ పారీణులుగా ప్రసిద్ధి కెక్కిన దువ్వూరి వేంకట రమణ శాస్త్రి గారిని డాక్టర్ ఆర్. అనంత పద్మనాభరావు ఒకసారి భోజనానికి పిలిచారు. అతిథిగా వెళ్ళిన శాస్త్రి గారు శ్రీమతి పద్మనాభరావుగారితో శాకపాకాలను గురించి, తన అలవాట్లను గురించి చెబుతూ ''అమ్మా నాకు తాలవ్యాలు తప్ప దంత్యాలు లేవు. మీరు ఏమేమీ చేస్తున్నారో'' అని చమత్కరించారట.

దువ్వూరి వారు తమ చివరి దశలో పక్షవాతం వ్యాధితో గుంటూరులో వున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రొఫసర్ కొర్లపాటి శ్రీరామమూర్తి గారు ఆయనను పరామర్శించడానికి వెళ్ళి ''ఎలా వుంది మీ స్థితి'' అని అడిగితే శాస్త్రి గారు మందహాసం చేసి ''ఏముంది అచ్చుకో ప్రయత్నం, హల్లుకో ప్రయత్నంగా వుంది'' అన్నారుట.



ఏడుపు మొహాలు పెట్టుకుని పోతూ వుంటారు.

చాలా కేసుల్లో ఆయన చట్టానికి దూరంగా పోయి తను అనుకున్న న్యాయం ప్రకారం తీర్పులు చెప్పేస్తుంటాడు. ఉద్యోగం వుంటుందా, వూడుతుందా అనే లక్ష్యమేలేదు ఆయనకి. తను న్యాయం అనుకున్న దాన్నించి ఆయన ఎంతమాత్రం చలించడు.

సాధారణంగా ఆయన దగ్గిర ఓడిపోయిన కేసులు పై కోర్టులికి పోయి నెగ్గుతూ వుంటాయి. అలా నెగ్గుతాయని ఆయనకి తెలుసు. తన దగ్గిర మాత్రం వాటికి జయం కలగనివ్వడు.

అలాంటిది జడ్జీ దగ్గిర విప్లవకారుల కుట్ర కేసు ఆర్నెల్లు నడిచి ఆనాడు తీర్పుకి సిద్ధమైంది.

విప్లవకారులు 'ప్రభుత్వాన్ని కూలదోసే కుట్ర' చేశారనడానికి సాక్ష్యంగా ప్రాసిక్యూషన్ లాయరు కొన్ని కొన్ని బలమైన పాయింట్లు చూపించడం వల్ల, తీర్పు విషయంలో పోలీసులకు ధైర్యంగానూ, ప్రజలకు అధైర్యంగానూ వుంది.

కానీ మళ్ళీ, ఈ జడ్జీ చట్టాన్ని లెక్క చెయ్యడు కదా అనీ, విప్లవకారులు స్టేట్‌మెంట్లు చదువుతూ వుండగా ఆయన సీరియస్‌గా చాలా పాయింట్లు రాసుకున్నాడు కదా అనీ, గుర్తు తెచ్చుకుంటే పోలీసులకు అధైర్యంగానూ, ప్రజలకు


GEMINI
Farm Fresh Milk
PASTEURISED HOMOGENISED TONED MILK

**రుచికరమైన శుచికరమైన పుష్టికరమైన చిక్కని పాలు**

తరతరాలకు పాయిశ్చరైజ్ పద్ధతి ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదించుటకు లూయిస్ పాశ్చర్, ఆ పాయిశ్చరైజ్ పద్ధతికి హోమోజనైజేడ్ పద్ధతి జోడించి చిక్కని తెల్లని పాల ధార అందిస్తుంది.

**జెమిని పాలు**

కప్పు కప్పుకి కమ్మని రుచితో మరిన్ని కప్పుల కాఫీ, టీ లకు జెమిని పాలు స్వచ్ఛమైన గేదె పాలు, పెరుగు కొరకు

**జెమిని పాలు**

మీరు నిద్ర లేవకముందే మీ పాల ఏజెంట్ వద్ద లభ్యమవుతాయి.

**జెమిని పాలు**

★ పుష్టికరమైన ఆరోగ్యకరమైన పాల కొరకు ఈ రోజునుండే హోల్ మిల్క్, టోన్డ్ మిల్క్, డబుల్ టోన్డ్ మిల్క్ గల

**జెమిని పాలు**

Mfr: **GEMINI MILK FOODS**

5-2-299/1, Old Bowenpally, Secunderabad - 11, Te: 7761020, 3708525



## శ్రీ విశ్వకొండ రాచనాథ శాస్త్రి

సామాజిక స్పృహ అవగాహనగల నవలా రచయితగా శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి సుప్రసిద్ధులు. సనాతన ధోరణులు గల విశ్వనాథ సత్యనారాయణగారు కవిసమ్రాట్‌గా లబ్ధప్రతిష్టులు. ఆలోచనా సరళిలో, రచనా పద్ధతిలో ఇద్దరివీ రెండు వేర్వేరు మార్గాలు. ఎదురెదురు ధ్రువాలని కూడా చెప్పవచ్చు. అయినా వారిద్దరికీ చాలా సారూప్యాలు వున్నాయి. వీరిద్దరికీ అసంఖ్యాకంగా అభిమానులున్నారు. ఇద్దరు హాస్యశీలురే, సహృదయులే! ఒకసారి మిత్రుల ఇష్టాగోష్టిలో శ్రీ రాచకొండ వారు అన్నారు- ''విశ్వనాథ సత్యనారాయణగారికి నేనంటే వెర్రి అభిమానం'' అని. వింటున్న మిత్రులకు ఇది చాలా విడ్డూరంగా తోచింది. విస్తుపోయి చూస్తున్న మిత్ర బృందంతో ''నా పట్ల వారికి ఎంత అభిమానమంటే నా పేరును ఆయన ఇంటి పేరుగా చేసుకున్నారు. చూశారా'' అన్నారు శ్రీ రాచకొండ. ఈ మాటకు హాయిగా నవ్వుకోవడం మిత్రుల వంతు అయితే గంభీర ముద్ర దాల్చడం శ్రీ రాచకొండ వంతు అయింది.

మహా ధైర్యంగానూ వుంది.

మొత్తానికి వాతావరణం అయోమయంగా వుంది. ఏం జరుగుతుందో ఎవరూ సరిగా వూహించలేకపోతున్నారు.

తీర్పు వేళ సమీపించింది. ఆ ఆవరణలో వున్న అన్ని కోర్టుల జనమూ అక్కడే చేరారు. కోర్టు నిశ్శబ్దమైంది.

జడ్జీ గంభీరంగా తీర్పు చదవడం మొదలుపెట్టాడు.

విప్లవకారులు ప్రభుత్వాన్ని కూలదొయ్యడానికి కొన్ని ప్రయత్నాలు చేశారనే సంగతి తను నమ్ముతున్నానన్నాడు. కానీ, ఆ ప్రయత్నాలకు 'కుట్ర' అని తను పేరు పెట్టలేనన్నాడు. విప్లవకారులు తమ స్టేట్‌మెంట్‌లో భారత ప్రజల దుస్థితిని వర్ణించారే, దాన్ని సరిగా అర్థం చేసుకోడానికే తనెంతో ప్రయత్నించానన్నాడు. ''సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని దోపిడీ చెయ్యడానికి భారత ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని విప్లవకారులు చేసే వాదంతో తను పూర్తిగా ఏకీభవిస్తున్నానన్నాడు. విప్లవకారులు వర్ణించిన భూస్వాముల దుష్టత్వాన్ని కూడా చాలాసార్లు గ్రామాల్లో తను కళ్ళారా చూశానన్నాడు. ''తెల్లదొరల చేతుల్లో అధికారం నల్లదొరల చేతుల్లోకి మారిందేగానీ, ఆర్థిక దోపిడీని వొదిలించుకున్న నిజమైన స్వాతంత్ర్యం దేశానికి రానేలేదు''ని వాదించే వాళ్ళమీద తనకు చెప్పలేనంత గౌరవం కలుగుతుందన్నాడు. విప్లవకారుల వర్ణనల్లో తనకు అర్థమైనంత వరకూ, దేశంలో కోట్లకొద్దీ ప్రజలు ఆకలితో, నిరుద్యోగంతో, జబ్బులతో, బాధలతో సతమతమైపోతూ వుంటే, ఇంకోపక్క-దేశంలో గూండాయిజం, లంచగొండితనం, అధిక ధరల వ్యవహారం, అరాచకత్వం పెచ్చు పెరిగిపోయి దేశం ఘోరంగా అప్పులపాలై పోతూ వుండడం... ఆ పరిస్థితంతా వూహిస్తే తన గుండె నీరైపోయిందన్నాడు.

''ఇలాంటి దోపిడీ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు చెయ్యకుండా దేశ క్షేమాన్ని కోరే వారెవరు మాత్రం వుండగలరు, ద్రోహులు తప్ప'' అని ఉక్కు ఈటెలాంటి ప్రశ్న ఒకటి విసిరాడు, పోలీసుల మీదకి!

ప్రాసిక్యూషన్ లాయరు అప్పటికే ఎటో మాయమయ్యాడు.

జడ్జీ మరెన్నో విధాలుగా విప్లవకారుల్ని అభినందన పరంపరలతో ముంచెత్తి, హఠాత్తుగా పోలీసుల మీద విరుచుకుపడ్డాడు. వాళ్ళు విప్లవకారుల మీద బనాయించిన కేసులో ఎన్నెన్ని అబద్ధాలున్నాయో, ఎన్నెన్ని వైరుధ్యాలున్నాయో, పాయింట్ల వారీగా పది పేజీలు చదివి వినిపించాడు.

విప్లవకారులు ఒకేరోజున, ఒకే వేళకి, వందేసి మైళ్ళ దూరాలు గల నాలుగు ప్రదేశాల్లో సంచరించి, ఏడు ఘోరాలు చేసినట్టుగా పోలీసులు చిత్రించిన దాన్ని ఎత్తి చూపించి- 'మనిషన్న వాడికి తలకాయ వుండి తీరుతుందని నేనింతకాలం నమ్మానే! నేను నమ్మింది నిజంకాదా లేకపోతే, పోలీసాఫీసర్లు మనుషులే కారా'' అని చిరునవ్వుతో కోర్టులో గుంపులు గుంపులుగా నిలబడ్డ వాళ్ళందరివేపూ చూశాడు.

జనాల ముసిముసి నవ్వులతో కోర్టు కలకల్లాడింది.

జడ్జీ, తన తీర్పు మళ్ళీ కొనసాగిస్తూ- ''ప్రభుత్వాన్ని కూలదొయ్యడానికి ప్రయత్నించిన విషయంలో విప్లవకారుల్ని దేశ భక్తులుగా భావించి ఎటువంటి శిక్షా లేకుండా విడిచి పెడుతున్నాను. జైలు శిక్షగానీ, జరిమానా శిక్ష గానీ విధించడం లేదు'' అన్నాడు.

జనం ఆనందోద్వేగాలతో చప్పట్లు కొట్టబోతుండగా జడ్జిగారు మొహం సీరియస్‌గా మార్చుకుని... ''కానీ...'' అన్నాడు.

సినిమా బొమ్మ మారినట్టు జడ్జీ మొహం మీద చిరునవ్వుకి బదులు కోప చిహ్నాలు చూసి జనం నిశ్చేష్టులయ్యారు.

''విప్లవకారులు కుట్రే పన్నారు! కుట్రే! అవును, చాలా పెద్ద కుట్ర పన్నారు! అందుకేం సందేహం లేదు'' అని జడ్జీ పదేపదే మొహం చిట్లించాడు.

''విప్లవకారులు విప్లవం రానివ్వకుండా కుట్రలు పన్నుతున్నారని నేనంటున్నాను. ఈ విషయంలో వారికి శిక్షలు వెయ్యకుండా విడిచిపెట్టడం నా వల్ల కాదంటున్నాను'' అని గర్జించాడు.

ఏవిటో అంతా అయోమయం అయిపోయింది- విప్లవకారులికీ, జనాలకీ, పోలీసులకీ, పై కిటికీలో పిచ్చుకలకీ కూడా. పాపం అవి తెల్లబోయి చప్పుళ్ళు మానాయి.

జడ్జీ, విప్లవకారుల్ని చూస్తూ- ''మీరు దేశ పరిస్థితుల్ని వర్ణిస్తూ స్టేట్‌మెంట్లు చదివారే, వాటిల్లో ఒక్క వాక్యమైనా పూర్తిగా సరిగా నాకర్థమైతే ఒట్టు! అక్కడో ముక్కా, ఇక్కడో ముక్కా అర్థం చేసుకుని, చాలా పుస్తకాలు చదివిన

వాణ్ణి కాబట్టి, ఎలాగో వాటిని పొందుపర్చుకుని, అసలు విషయం గ్రహించుకున్నాను. నిజం చెప్పాలంటే, ఈ కేసులో మీరేం సమాధానం చెప్పుకుంటున్నారో మీ స్టేట్‌మెంట్ల ద్వారా గాక ప్రాసిక్యూషన్ లాయరు ద్వారానే బాగా తెలిసింది నాకు'' అన్నాడు ''తెలిసిందా'' అన్నట్టు చూస్తూ.

అంతకు ముందెటో మాయమైపోయిన ప్రాసిక్యూషన్ లాయరు హఠాత్తుగా ఎక్కణ్ణించో వొచ్చి పకపకా నవ్వి వెళ్ళాడు.

జనం తేరుకోలేని స్థితిలో పడిపోయారు.

విప్లవకారులు ఒకరి మొహాలొకరు చూసుకుని కంగారు పడ్డారు.

జడ్జీ కోపానికి శబ్దాలన్నీ దాక్కుని కోర్టు నిశ్శబ్దమైపోయింది.

జడ్జీ తన ప్రసంగం కొనసాగించాడు- ''ఎన్నో సంవత్సరాలనించీ మీరు పేపర్లు నడుపుతున్నారు. కరపత్రాలు రాస్తున్నారు. డాక్యుమెంట్లు రాస్తున్నారు. స్టేట్‌మెంట్లు రాస్తున్నారు. ఎవరికోసం ఇవన్నీ 'ప్రజల కోసం' అంటారని తెలుసు నాకు. కానీ ప్రజల కోసమేనా అని నా ప్రశ్న

## చెరుకువాడ ఛలోక్తి

ప్రముఖ కాంగ్రెస్ వాది ఆంధ్ర భీమా డిండిమ బిరుదాంకితులూ అయిన చెరుకువాడ నరసింహం గారు తమ ఉపన్యాసాలతో శ్రోతల్ని ముగ్ధుల్ని చేసేవారు. సున్నితమైన హాస్య ప్రసంగాలకు వారు పెట్టింది పేరు. ఎవరు ఎన్నికలలో నిలబడ్డా పార్టీ తరపున ప్రచార సభలలో పాల్గొనే నరసింహంగారు ఒకసారి వారే స్వయంగా పోటీ చేశారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ- ''అయ్యా! ఇన్నాళ్ళు మంత్రసానితనం మాత్రమే చేస్తూ వచ్చాను. కాని ఇప్పుడు మంత్రసానే ప్రసవించడానికి సిద్ధంగా వుంది. అందులోనూ, వృద్ధాప్యంలో...'' అన్నారు. వారి హాస్య స్ఫోరక ప్రసంగాలను శ్రోతలు ఎప్పటికీ మర్చిపోలేరు.



ఎంతకాలంనించో మీ పేపర్లూ, పుస్తకాలూ చదివే నాకే మీ రాతలు అర్థం చేసుకోవడం మహా ఇబ్బందిగా వుంటే, వాటిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారంటే నేను నమ్ముతానా మీ రాతలు ప్రజలకేమీ అర్థం కావని నేనిప్పుడు అనేక సాక్ష్యాలతో రుజువు చేస్తాను'' అని ఒక్క సెకన్ ఆగి మళ్ళీ ప్రారంభించాడు.

''మీరు తెలుగు పుటక పుట్టినా, తెలుగు భాష నేర్చుకోనందుకు నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. మాట మాట్లాడితే 'కోరబడింది', 'అడగబడింది', 'చెప్పబడింది', 'ఎండగట్టబడింది' అంటూ 'బడుబడులు' గుప్పిస్తారేమయ్యా ఈ 'బడు'ల వ్యవహారం తెలుగులో వుండడం మీరెక్కడన్నా చూశారా మీ


With Best Compliments From

THE ANDHRA PRADESH PAPER MILLS LIMITED

(AN ISO 9002 COMPANY)

Manufacturers of High Quality Writing, Printing, Packing, Wrapping, Andhra Copier, Speciality Papers and Paper Boards

**Corporate Office:**
501-509, V Floor,
Swapnalok Complex, 92/93, S.D.Road,
Secunderabad-500 003
Telephones: 7813715, 7813625, 7812671, 7813529
Fax: 91-040-7813717
e-mail: appm@hd1.vsnl.net.in; Grams: APIMILL

**Regd. Office & Factory:**
RAJAHMUNDRY-533 105
East Godavari District
Andhra Pradesh
Telephones: 471831 to 37; 474380, 474389
Fax: 91-883-474128
e-mail: appmrjy@hd2.dot.net.in; Grams: PAPERMILL

**Regional Offices:**

{A} 4866/1, Harbans Singh Street,
24, Daryagunj,
NEW DELHI-110 002.
Telephones: 011-3275731 / 3276817
Fax: 011-3274022
e-mail: appmdel@del6.vsnl.net.in

{B} Shreeniwas House, Hazarimal
Somani Marg,
MUMBAI - 400 001
Telephones:022-2078485/2073326
Fax: 022-2071254
e-mail: appmbom@bom2.vsnl.net.in

{C} Krishna Apartments, 7th Floor,
224/A, A.J.C. Bose Road,
CALCUTTA - 700 017
Telephone: 033-2473707
Fax: 033-2478950
e-mail: appmcal@cal2.vsnl.net.in



## గిరి కంటే పెద్ద!

**1969**లో భారత రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీ వి.వి.గిరిని చూడడానికి ప్రఖ్యాత హాస్య రచయిత శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి వెళ్ళారు. గిరి గారు బార్-ఎట్-లా అయితే, మొక్కపాటి వారు బారిష్టరు పార్వతీశం సృష్టికర్త. వారిద్దరూ మిత్రులు, సహాధ్యాయులు కూడా. ఆ మాట ఈ మాటా అయాక గిరి గారితో ''మీరు రాష్ట్రపతి గనుక దేశం అంతటికీ పెద్ద వారు. కాని మీకంటే నేను పెద్దవాణ్ణి'' అన్నారట మొక్కపాటి వారు. శ్రీ గిరి ఒక్క క్షణం నివ్వెరపడి ''అదెట్లా'' అని అడిగారు. ''అవును వయసులో మీకంటే నేను రెండేళ్ళు పెద్దవాణ్ణి'' అని జవాబు ఇచ్చారు శాస్త్రిగారు తమ సహజ చమత్కార ధోరణిలో. నిజంగానే మొక్కపాటి వారు గిరి గారి కంటే వయసులో పెద్ద వారు కనుక చనువు తీసుకున్నారు.

తల్లులూ, తండ్రులూ, తాతలూ, ఎన్నడన్నా, 'బడు'ల భాష మాట్లాడ్డం విన్నారా ''అబ్బాయీ! అన్నం పెట్టబడింది'' అని మీ తల్లులన్నారా ఎన్నడైనా ''పొలం దున్నబడింది'' అని మీ తండ్రులు గానీ, ఇంకెవరు గానీ అని వుంటారా ఈ 'బడు'ల భాషలో తెలుగు వాళ్ళెవరైనా మాట్లాడ్డం ఎక్కడ విన్నారు మీరు మరి ఇది మీకెలా అబ్బింది ఎలా నేర్చుకున్నారయ్యా ఎక్కడా లేనిదాన్ని ''కడిగిన ముత్యం'' అని రాయాల్సివొస్తే 'కడగబడ్డ ముత్యం' అని రాస్తారనుకుంటానే మీరు! కాస్త తెలుగు నుడికారం నేర్చుకోండయ్యా! ప్రతీ భాషకీ ఒక స్వంత స్వభావం వుంటుంది. దాన్ని అర్థం చేసుకోకపోతే చెప్పేదాంట్లో భావం ఖూనీ ఐపోతుంది. 'బూడిదలో పోసిన పన్నీరు'ని 'బూడిదలో పోయబడ్డ పన్నీర'ని రాస్తే అది తెలుగు లాగ కనపడితే మాత్రం తెలుగవుతుందా తెలుగక్షరాల్లో వుంటే మాత్రం తెలుగవుతుందా- సరే, ఆ సంగతి వొదిలేస్తాను... ఈ తమాషా చూడండి!

''హరిజనులు, గిరిజనులకు భూములు ఇవ్వాలి!''

''విన్నారా హరిజనులు గిరిజనులకు భూములు ఇవ్వాలట! మీరు రాసిందే ఈ వాక్యం. అదండీ మీ సంగతీ! హరిజనులు గిరిజనులకు భూములు ఇవ్వాలా ఎక్కడదెచ్చి వాళ్ళకేడ్చినయ్యా భూములు, ఇంకోళ్ళకివ్వడానికి ఎక్కడదెచ్చి ఇవ్వమంటారయ్యా హరిజనుల్ని భూములూ''

విప్లవకారుల్లో ఒకాయన, తన స్టేటుమెంట్లో ఆ వాక్యం రాసినాయన- కొంచెం కంగారు పడుతూ ఏదో చెప్పబోతే జడ్జీ అడ్డొచ్చాడు-'' ... తెలుసులెండి, మీ అభిప్రాయం నేను గ్రహించాను. అసలు మీ ఉద్దేశం ఇంకోటీ. 'హరిజనులకూ, గిరిజనులకూ భూములు ఇవ్వాలి' అని చెప్పదల్చుకున్నారు. అదీ సంగతి. అంతేనా మరి మీరు రాసిందానికి ఆ అర్థం వొచ్చిందా ఎందుకు రాలేదో గ్రహించారా

మీరు రాసిన పద్ధతి తెలుగు భాషకే విరుద్ధం. అందుకే దానికి అంత తప్పు అర్థం వచ్చింది.

మనం రోజా మాట్లాడేప్పుడు, మనకు తెలీకుండానే మన మాటల్లో కొన్ని పద్ధతులవలంబిస్తాం. వాటిని సూత్రాలనండీ, నియమాలనండీ, ఇంకేమైనా అనండీ. కొన్ని రూల్సు మాత్రం మనం మాట్లాడే భాషలో వుంటాయి. రూల్సు లేకుండా భాష నడిస్తే నీ మాటలు నాకూ, నా మాటలు నీకూ బోధపడవు. ఆ రూల్సుని పట్టుకుని వాటిని, 'రాసే భాష'లో వుపయోగిస్తేనే, ఆ 'రాత'ని మళ్ళీ చదివినప్పుడు సరిగ్గా బోధపడుతుంది.

మనం ఎలా మాట్లాడతామో ఆ నియమాలతో రాస్తేనే భాష సరిగ్గా వుంటుంది- అదీ అసలు సూత్రం.

హరిజనులూ, గిరిజనులూ కూడా భూములు లేనివాళ్ళే. వాళ్ళందరికీ భూములు అవసరమనే మీరు చెప్పదల్చుకున్నది. ఆ మాటలే మీరు నోటి మాటలుగా ఎవరితోనన్నా అనవలసి వచ్చినప్పుడు ఏమంటారు

'పాపం వాళ్ళందరూ భూముల్లేక బాధపడుతున్నారూ, అందరికీ భూములు ఇవ్వాలీ, హరిజనులకీ, గిరిజనులకీ భూములు ఇవ్వాలి' అంటారు. అంతే కదా కానీ, ఆ మాటల కాయితం మీద రాయాల్సి వచ్చేసరికి రెండు 'కర్త'ల దగ్గిరా రెండు 'కి'లు పెట్టకుండా, రెంటికీ చివర ఒక్క 'కి'యే పెట్టారు. మాట్లాడేప్పుడు పాటించే నియమాన్ని రాతలో పాటించకపోవడం వల్ల ఆ రాత తప్పైపోయింది. తప్పు అర్థం వొచ్చేసింది.

నా మాటల్లో మీకు నమ్మకం లేకపోతే ఇంకా కొన్ని వుదాహరణలు చూపిస్తాను, చూడండి! మీ స్టేట్‌మెంట్లు వింటూ నాకు వొళ్ళు మండిన చోటల్లా నోట్ చేసుకున్నాలే. ఇది వినండి!

''దేశంలో ఉప్పు బట్టలకు కొరత ఏర్పడింది!''

విన్నారా ఉప్పు బట్టలకు కొరత ఏర్పడిందటండీ! బట్టల్లో- నూలు బట్టలూ, పట్టు బట్టలూ, సిల్కు బట్టలూ వుండటం ఎరుగుదును గానీ, ఉప్పు బట్టలూ, తీపి బట్టలూ, కారం బట్టలూ వుంటాయని ఎరగను సుమండీ! భలే తెలుగు మనుషులయ్యా మీరూ! ఎంత కమ్మటి తెలుగు రాశారు! పల్లెటూరి రైతులు ఎంత హాయిగా మాట్లాడతారో వినండయ్యా! మామూలుగా మాట్లాడేప్పుడైతే మీరూ బాగానే మాట్లాడతారులెండి. రాసేప్పుడూ, వుపన్యాసాలిచ్చేప్పుడూ పట్టుకుంటుంది మీకీ జబ్బు.

''దేశంలో ఉప్పుకీ, బట్టలకీ కొరత ఏర్పడింది'' అనడానికొచ్చిన తిప్పలన్నమాట ఇది! మీరు చేసిన తప్పేమిటో ఇప్పటికైనా గ్రహించారా

'ఉప్పు' తర్వాత 'కామా' పెట్టుకున్నారే అనుకోండీ మీ రాతలో. ఆ 'కామా' నేను చూడలేదు కదా అనొచ్చు మీరు. 'ఉప్పు' తర్వాత 'కామా' పెట్టినా ఆ వాక్యం తప్పేగాని, రైటు కాదు. 'కామా' అనేది ఒక విరామాన్ని

సూచిస్తుందే గాని 'ఉప్పు' తర్వాత వుండవలసిన విభక్తి చిహ్నాన్ని తీసుకొచ్చి పెట్టదు. ''కొరత ఏర్పడింది'' అనే క్రియ, రెండు సరుకులకు సంబంధించింది కాబట్టి, ఆ రెండిటిపక్కనా 'కి'లు గాని, 'కు'లు గాని పెట్టి తీరాలి.

అలా పెట్టకపోతే- 'ఉప్పు బట్టలకి' అవుతుంది.

అలా పెడితే- 'ఉప్పుకీ, బట్టలకీ' అవుతుంది.

'నేనేదో చాదస్తపు గ్రామరు పాయింట్లు చెపుతున్నాననుకోకండి. అరసున్నాలో, బండీరాలో పెట్టమనడం లేదునేను. మాట్లాడే భాషలో అవలంబించే కొన్ని లక్షణాలే గ్రామరంటే. వాడుక భాషలో లక్షణాలు మీరర్థం చేసుకోడం లేదు కాబట్టి వాటి గురించే చెపుతున్నాను.''

జడ్జీ, తలకాయ దించి మళ్ళీ కాయితాలవేపు చూసి ''ఓహో! ఈ విడ్డూరం చూడండీ'' అంటూ మళ్ళీ తలెత్తాడు.

''స్త్రీలు, హరిజనుల పైన అత్యాచారాలు చేశారు!'' విన్నారా స్త్రీలు, హరిజనుల మీద అత్యాచారాలు చేశారట!

''బాగుందండీ! మహా భేషుగ్గా వుంది! స్త్రీల మీద అత్తలూ, భర్తలూ, అందరూ వేసే అభాండాలు చాలక ఇదొకటన్న మాట మీ విప్లవకారులు కొత్తగా వేసేది! అంతేనా-'' అని హుంకరించాడు జడ్జీ.

## జరుక్ సూక్తం

మల్లవరపు విశ్వేశ్వరరావుగారి మధుకీల కావ్యానికి ముందు మాటలో దేవులపల్లి కృష్ణ శాస్త్రి గారు ఇలా వ్రాశారు.

''విశ్వేశ్వరరావూ!<br>
నీ రచనలన్నీ పుస్తక రూపంలో రావాలయ్యా<br>
నువ్వు కవివయ్యా-<br>
నేను ఎవ్వరితోటి ఇట్లా అనను, విశ్వేశ్వరరావు నిజంగా కవి''

ఈ పంక్తులు చదివాక సాహిత్య విదూషకునిగా ప్రసిద్ధికెక్కిన జలసూత్రం రుక్మిణీ నాథ శాస్త్రిగారు చేసిన పేరడీ!

''సుబ్బారావూ!<br>
నువ్వింక క్షవరం చేయించుకోవాలయ్యా<br>
నీ తల మాసిందయ్యా-<br>
నేను ఎవ్వరితోటీ ఇట్లా అనను,<br>
సుబ్బారావు నిజంగా తలకు మాసిన వాడు''




దీపావళి శుభాకాంక్షలతో... 1985 నుండి మీ నిరంతర సేవలో...

**ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ & సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

ప్రైవేట్ డిటెక్టివ్స్, ఇన్సూరెన్స్ ఇన్వెస్టిగేటర్స్ & ఇండస్ట్రియల్ సెక్యూరిటీ కన్సల్టెంట్స్

**H.O.: డోర్ నెం : 57-3-4, పటమట పోస్ట్, విజయవాడ - 520 006**

ఫోన్స్ : 476330, 477156, 430106
సెల్ : 98481 - 13777, 27456, 27457, 96210

Fax No. 0866-480352
E-Mail : opdss @ md3.vsnl.com.

బ్రాంచీలు

★ హైదరాబాద్ : ఫోన్ : 040-3735563, 3750722 సెల్ : 98481-27457 ఫ్యాక్స్ : 040-3741987
★ విశాఖ : ఫోన్ : 0891-517657, (రెసి) 500684 సెల్ : 98481-96210
★ మద్రాస్ : ఫోన్ : 044-8213835
★ నాగపూర్ : ఫోన్ : 0712-233423
★ తిరుపతి : ఫోన్ : 08574-25724 సెల్ : 98481-27455
★ కాకినాడ : ఫోన్ : 0884-371640 సెల్ : 98481-27458 ఫ్యాక్స్ : 0884-377079
★ నెల్లూరు : ఫోన్ : 0861-336509
★ ఖమ్మం : ఫోన్ : 08742-27126
★ కొవ్వూరు : ఫోన్ : 08813-31475
★ గుంటూరు : ఫోన్ : 0863-230518 సెల్ : 98481-27454



## సంకర సమాసం

సహాయ నిరాకరణోద్యమంలోకి 1921 లోనే ప్రవేశించిన దుగ్గిరాల గోపాల కృష్ణయ్య గారు మంచి హాస్య ధోరణి గల వారు. ఆయన గోల్డ్ సిగరెట్లు (టిన్నుల్లో అవి బ్రిటన్ నుంచి దిగుమతి అయ్యేవి) కాల్చేవారు.

''ఏమండీ గోపాలకృష్ణయ్య గారూ మీరు కూడా విదేశీ వస్తువులు వాడుతున్నారా'' అని ఎవరో ఆక్షేపిస్తే- ''వాడడం లేదు గాంధీ మహాత్ముడు చెప్పిన ప్రకారం కాల్చేస్తున్నాను'' అన్నారట ఆయన.

గోపాలకృష్ణయ్య గారు 'రామదండు' ఏర్పరచినప్పుడు ఉమర్ ఆలీషా గారు ''రామదండు ఏమిటి సంకర సమాసం'' అని ఆక్షేపించారట. ఆ సంగతి తెలిసిన దుగ్గిరాల ''ఇంతకీ ఉమర్ ఆలీషా ఏం సమాసం'' అనడిగారట.

ఆ వాక్యం రాసిన విప్లవకారుడు తికమకపడి తల వాలేశాడు. పోలీసులు గ్రామాల్లోకి వచ్చి అందరి మీదా అత్యాచారాలు చేశారని వివరిస్తూ, ఆ సందర్భంలో ఆ వాక్యం రాశాడు. జడ్జీ చెప్పిం తర్వాత అందులో తప్పుందని అర్థమైంది గానీ, దాన్నెలా సరిదిద్దాలా వెంటనే తోచలేదు.

మళ్ళీ జడ్జీయే అన్నాడు.

''స్త్రీలపైనా, హరిజనులపైనా అత్యాచారాలు చేశారు'' అన్నమాట అసలు అర్థం! మీ రాతల్లో ఇంత రహస్యార్థం వుందని ఎలా వూహించాలి- పోనీ, ఇది చూడండి!

''స్త్రీలు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం!'' అన్ని వాక్యాలూ ఇలా రాసుకుంటూపోతే ఎవడు అర్థం చేసుకుంటాడివి

''స్త్రీలకూ, బలహీన వర్గాలకూ అధిక ప్రాధాన్యం'' అని దిద్దుకోవాలని తెలిసిందా ఇప్పటికైనా

మీరు రాసిన ఒక్క వాక్యం తీసుకుంటే, అందులో వెయ్యి ఘోరాలుంటాయి. వాక్యంలో కొన్ని కొన్ని మాటలకు దీర్ఘాలు పెట్టవలసి వుంటుందనే సంగతి మీరు ఎరగనే ఎరగరు.

ఇది చూడండి!

''దేశం లోపల, బయట శత్రువులున్నారు.'' ఇదా తెలుగు మాట్లాడేప్పుడు ఇలాగే మాట్లాడతామా మాట్లాడి చూసుకోండి!

''దేశం లోపలా, బయటా శత్రువులున్నారు.'' అంటాం. ఒకసారి మీరు స్పెక్ట్రోగ్రాఫ్ ముందు మాట్లాడి మీ మాటలు గ్రాఫ్ మీద ఎలా రికార్డవుతాయో చూడండి! మన మాటల్లో ఎక్కడెక్కడ దీర్ఘాలు రికార్డవుతాయో చూస్తే, ఆ దీర్ఘాలు లేకుండా ఆ మాటలు రాస్తే ఎంత తప్పు అర్థాలు వస్తాయో తెలుస్తుంది మీకు.

మీ స్టేట్‌మెంట్స్ నించి రాసుకున్న వాక్యమే ఒకటి చదువుతాను వినండి! దీనికి ఎవరైనా వెంటనే సరైన అర్థం చెప్పగలిగితే సంతోషిస్తాను. నా స్వంత ఖర్చుతో ఏదన్నా బహుమతి కూడా ఇస్తాను.

వినండి మరి వాక్యం!

''ఆత్మరక్షణ, శత్రు నిర్మూలన యుద్ధం యొక్క సూత్రాలు.''

జడ్జీ ఆ వాక్యం రెండుసార్లు చదివి ''సరే, చెప్పండి వెంటనే'' అన్నాడు.

ఎవ్వరూ పలకలేదు. ఒక నిముషం చెప్పలేనంత నిశ్శబ్దంగా గడిచింది.

విప్లవకారుల మీద అత్యంతాభిమానం వున్న ఒక కాలేజీ విద్యార్థి ఆ వాక్యం గబగబా కాయితం మీద రాసుకున్నాడు, జడ్జీ చదువుతూ వుండగానే. కిందికీ మీదికీ తిప్పి ఆతృతగా దాన్ని శల్య పరీక్షలు చేశాడు. హఠాత్తుగా ఏదో బోధపడి ''నేను చెపుతాను'' అని ఒక కేకపెట్టి గుంపులోంచి ముందుకొచ్చాడు.

''బహుమతి నీకేనా వూ చెప్పు'' అని జడ్జీ కొంచెం హాస్యంగా చూశాడు.

విద్యార్థి చేతిలో కాయితం చూసుకుంటూ ''శత్రు నిర్మూలనా యుద్ధంలో ఆత్మరక్షణ అనేది...'' అని హఠాత్తుగా ఆగిపోయి, కంగారులో తికమకపడి- ''కాదు, కాదు, అది కాదు, ఆత్మరక్షణా శత్రు నిర్మూలనా- యుద్ధం యొక్క సూత్రాలు! ఆ, అదీ'' అని బతికి బయటపడి తేలిగ్గా వూపిరి పీల్చాడు.

జడ్జీ చిరునవ్వు నవ్వి ''సరిగానే చెప్పావు. కానీ! నీకు బహుమతి రాదు'' అన్నాడు.

''నేను బహుమతి కోసం చెప్పలేదు. విప్లవకారులు సరిగానే రాశారని రుజువు చెయ్యడానికి చెప్పాను'' అని విద్యార్థి తలెగరేశాడు.

''ఓహో! అలాగా ఆ వాక్యం సరిగానే వుంటే దాన్ని వెంటనే ఎందుకు అర్థం చేసుకోలేక పోయావో చెప్పు! మొదట తడబడి ఇంకేదో అర్థం ఎందుకు చెప్పబోయావో చెప్పు! ఇక్కడ ఇంతమంది వుండగా అది ఇద్దరికో ముగ్గురికో మాత్రమే అర్థమైందంటే అర్థం కాని వాళ్ళెంతమంది వున్నారో లెక్క పెట్టి చెప్పు!''

విద్యార్థి మాట్లాడలేదు. సిగ్గుపడ్డట్టు వూరుకున్నాడు.

''ఆ వాక్యంలో ఎక్కడ అవసరమో అక్కడ దీర్ఘాలు పెట్టి చెప్పావు నువ్వు. అలా పెడితేనే ఆ వాక్యం అందరికీ అర్థమైంది. ఎక్కడ అవసరమో అక్కడ దీర్ఘాలు లేకపోతే ఆ రాత ఎంత అయోమయంగా వుంటుందో అర్థం చేసుకోమంటున్నాను నేను. సరే, ఇంకో చిన్న వాక్యం చదువుతాను, చూడు! 'వరి, గోధుమ, చెరకు పొలాలు బాగా పండాయి' ఇది కరక్టేనా''

''కాదు, వరీ, గోధుమా, చెరుకూ పొలాలు బాగా పండాయి- అనాలి''

''వెరీగుడ్! ఇంకో రకంగా కూడా చెప్పగలవేమో చూడు!''

జడ్జీగారి మెప్పు పొందిన ఉత్సాహంతో విద్యార్థి మహో చురుగ్గా ఆలోచించి - ''వరి పొలాలూ, గోధుమ పొలాలూ, చెరకు పొలాలూ బాగా పండాయి'' అన్నాడు.

జడ్జీగారు ఆనందపడి పోతూ - ''చాలా తెలివైన వాడివి! నీకు బహుమతి ఇవ్వవలసిందే. ఈ పెన్ను తీసుకుంటావా'' అని చేతిలో పెన్ను చూపించాడు.

''వొద్దండీ. మీరు రాసుకోండి'' అని విద్యార్థి సిగ్గుపడ్డాడు.

## ప్రాక్టికల్ జోక్

హాస్యరస ఘనాపాఠిగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మొక్కపాటి బారిస్టర్ పార్వతీశం రచనా విషయమై తనమీదే ఒక జోక్ వేసుకోవడం, అది ప్రాక్టికల్ కావడమూ జరిగింది. బారిస్టర్ పార్వతీశం మొదటి భాగం వచ్చాక ఎంతకాలమైనా తదుపరి భాగం రాకపోయేసరికి రాజమండ్రి సభలో ''రెండో భాగం ఎప్పుడు రాస్తారో చెప్పండి'' అని సభికులు గట్టిగా పట్టుబట్టారు. దానికి నరసింహశాస్త్రిగారు జవాబుగా చిలకమర్తి వారు యిలాగే కర్పూరమంజరి మొదటి భాగం వ్రాసి తరువాత భాగం ఎందుకు వ్రాయలేదు. చివరకు ఆయన అది రాసిన కొద్ది రోజులకే మరణించారు. అలాగే నాకూ అవుతుందేమోనని భయపడుతున్నాను'' అన్నారు. తర్వాత మొక్కపాటి వారు బారిస్టర్ పార్వతీశం మిగతా భాగాలు రాయడం పూర్తి చేసిన స్వల్ప కాలంలోనే మరణించడం, వారి మాటలు ఆయన పట్ల ప్రాక్టికల్ జోక్ కావడం విధివిలాసం!




''నాకు ఇంకో పెన్నుంది. తీసుకో ఇది'' అని జడ్జీ మళ్ళీ ఇవ్వబోయాడు. అప్పటికి విద్యార్థి తేరుకుని- ''విప్లవకారుల్ని మందలించే మీ చేతుల్లోంచి బహుమతి తీసుకోడం నాకిష్టం లేదు'' అన్నాడు కోపంగా.

''అలాగా సరే, నేను చెప్పదల్చుకున్నది కంటిన్యూ చేస్తాను'' అని జడ్జీ మొహం తిప్పేశాడు.

''మనం ప్రతి నిముషం 'మాట్లాడే భాష'లో దీర్ఘాలు ఎక్కడెక్కడ పలుకుతామో ఆ దీర్ఘాలు రాతలో కూడా వుండకపోతే కొంపలు అంటుకుంటాయని నేను చెప్పదల్చుకున్నాను. ఒక్క వాక్యం అర్థం చేసుకోడానికే ఇంత చర్చ జరిగితే, ఒక పేరా అర్థం చేసుకోడానికి ఎన్ని చర్చలు జరగాలి ఒక పేజీ అర్థం చేసుకోడానికీ ఒక పుస్తకం అర్థం చేసుకోడానికీ ఈవిప్లవకారులు రాసిన పుస్తకాలైతే, చదివేవాడిజన్మంతటికీ ఒక్క పుస్తకం చాలు

ఎవరైనా ఒక ఉత్తముడు, పాపం ఏదో నేర్చుకుందామనే ఆశతో ఒక వంద

★ ★ ★
HOTEL
Bliss

A GROUP OF BLISS HOTELS LTD.
TIRUPATI

A THREE STAR BUSINESS CLASS HOTEL
HOTEL BLISS,
RENIGUNTA ROAD, TIRUPATI
PH : 21650 (8 LINES) FAX : 20657
TARIFF : RS. 475/- TO 1250/-

ECONOMY HOTEL
HOTEL VIKRAM,
OPP. R.T.C. BUS STAND,
TIRUPATI
PH : 25433 (8 LINES)
TARIFF : RS. 80/- TO 500/-

A PURE VEGETARIAN RESTAURANT
HOTEL BLISS
NEAR RAMBAGEECHA AREA
TIRUMALA
PH : 79151

SPECIAL FEATURES
NAVRATTAN : A PURE VEG. RESTAURANT
KHAZANA : A MULTI CUISINE RESTAURANT
24 HOURS COFFEE SHOP
TRAVEL DESK
PEARL SHOP
SPECIAL DARSHAN ASISTANCE

CONFERENCE HALLS & CAPACITY
DARBAR - 350
SURYA - 150
MADHUVAN - 50
BLISS - 30
FOR MARRIAGES
VIKRAM TERRACE - 750
RAJAYALAKSHMI KALYANAMANDAPAM - 1000

NOTE : SPECIAL DISCOUNT FOR BULK BOOKINGS, LOCAL SIGHT SEEING TRANSPORTATION IS ARRANGED & SPECIAL DARSHAN ASSISTANCE.



## జాయింటుమెంటు

ఆంధ్రదేశంలో కొప్పరపు కవులు, తిరుపతి వెంకట కవులు సాహితీ సామ్రాజ్యాన్ని పాలిస్తున్న రోజులలో జంట కవులుగా చెలామణీ కావాలని చాలా మంది వుత్సాహపడ్డారు. విశ్వనాథ గారు కొడాలి ఆంజనేయులు గారితో కలసి జంట కవిత్వం చెప్పారు. విశ్వనాథ వారి తండ్రి పేరు శోభనాద్రి. కొడాలి వారి తండ్రి పేరు వెంకటాచలం. ఇద్దరి తండ్రుల పేర్లలోనూ గిరులున్నవి కనుక వారిరువురు గిరి కుమరులు అని కలం పేర్లతో కలసి కవిత్వం చెప్పారు. ఆ రోజులలోనే దీపాల పిచ్చయ్య శాస్త్రి, గుర్రం జాషువా కూడా జంట కవులుగా రూపొంది రచనలు చెయ్యాలని వుబలాటపడ్డారు. ఇద్దరికీ కలిసి వచ్చే పేరు నిర్ధారణ చెయ్యడానికి ఒకరోజు సమావేశమైనారు. పైన చెప్పిన జంట కవుల్లాగా ఇమిడిపోయే పేరు వీరికి దొరకలేదు! పిచ్చి జాషువా లేదా జాషువా పిచ్చి అని పెట్టుకోవాల్సి వచ్చిందట. అందుకని వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకుని విడివిడిగా ప్రతిష్ట నార్జించారు. వారికే కనుక పేరు కుదిరి వుంటే ఆ జంట మరో గొప్ప కావ్యాన్ని తెలుగు మాగాణంలో పండించి వుండేదేమో.

పేజీల ''విప్లవ'' పుస్తకం మొదలు పెడతాడనుకోండీ. ఒక సంవత్సరం తిరిగే టప్పటికి ఐదో పేజీలో వుంటాడు. పదిహేడేళ్ళ తర్వాత చూస్తే పధ్నాలుగో పేజీలో వుంటాడు. ఆయన ఎనభై ఏళ్ళు జీవించి మృత్యు ముఖంలో వున్నప్పుడు ''ఆ పుస్తకం పూర్తి చేశావా తాతా!'' అని అడిగితే పాపం ఆయన కొంచెం సిగ్గుపడుతూ ''ఇరవై రెండో పేజీలోకి వచ్చాను'' అని చెప్పి తను బతికి బట్ట కడితే ఆ మిగిలిన పుస్తకం చదవాల్సి వొస్తుందేమోననే దడతో, టక్కున చచ్చి వూరుకుంటాడు.''

జనాల మొహాల మీద చిరునవ్వులు గానీ, ముసిముసి నవ్వులు గానీ కన పడలేదు, జడ్జీకి. ఆ జనంలో చాలా మంది విప్లవ పత్రికలూ, పుస్తకాలూ చదివే ప్రయత్నాలు చేసి విరమించుకున్న వాళ్ళే. అయినా వాళ్ళకందరికీ జడ్జీ మీద కోపం వచ్చింది విప్లవకారుల్ని హాస్యం చేస్తాడా' అని.

జడ్జీ గ్రహించాడది. తనొక్కడే అందరి మొహాలకీ సరిపడే చిరునవ్వు నవ్వుతూ - ''ఇప్పుడొక వాక్యం చదువుతాను చూడండి. కాయితాలూ, కలాలూ వున్నవాళ్ళు రాసుకోండి. లేని వాళ్ళు కావాలంటే నా టేబుల్ మీద నించి తీసికోండి'' అన్నాడు.

వెంటనే జనంలోంచి నలుగురైదుగురు కుర్రాళ్ళు జడ్జీ టేబుల్ మీదకి ఎగబడి తెల్లకాయితాలూ, పెన్నులూ, బాల్ పెన్నులూ ఏది దొరికితే అది పట్టుకు పోయారు. ఒక కుర్రాడు జడ్జీ చేతిలో పెన్ను లాక్కున్నాడు. జడ్జీగారు, టేబులంతా వెతుక్కుని చిన్న పెన్సిల్ ముక్క సంపాయించుకున్నాడు. ''వూ... రాసుకోండి. రడీయేనా'' అని, చెప్పడం మొదలెట్టాడు.

''ఆర్థికాభివృద్ధి పేరుతో ప్రభుత్వం అనుసరిస్తున్న బడ్జెట్ విధానం, పారిశ్రామిక విధానం దేశ వనరులను కొల్లగొట్టడానికి సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడికి, భారత దళారీ- బూర్జువా భూస్వామ్య వర్గాలకు అసంఖ్యాకమైన రాయితీలు కల్పిస్తూ అదే సమయంలో అధిక ధరలు అధిక పన్నులు లోటు బడ్జెట్ విధానంతో కోట్లాది పీడిత ప్రజలను కొల్లగొడుతోంది''.

జడ్జీ, ఆ వాక్యం రెండోసారి కూడా చెప్పాడు. జనంలో కొందరు నాల్గైదు గుంపులుగా చేరి రాసుకున్నారు.

''ఏం, రాసుకున్నారా దీని అర్థం ఏమిటో చెప్పండి ఎవరైనా''

ఒక యువకుడు వెంటనే గుంపులోంచి తోసుకొచ్చి చేతిలో కాయితం చదువుకుంటూ వాక్యం వెంట చివరి దాకా వెళ్ళి, తలెత్తి చెప్పబోయి, పై మాటలు మరిచిపోయి, మళ్ళీ కాయితం మీదకి మొహం దించి, గబగబా చదివి, చాకులా మొహం ఎత్తి రెండు మాటలు చెప్పి, అంతలో మళ్ళీ మధ్యలో మాటలు మరిచిపోయి, మళ్ళీ కాయితం చూసి, మళ్ళీ చెప్పబోయి, హఠాత్తుగా గుంపులోకి మాయమయ్యాడు.

మిగిలిన యువకులు కూడా గుంపు బైటికి రాకుండా లోపలే రెండు మూడు రిహార్సల్స్ వేసుకున్నారు గానీ ఎంత శ్రద్ధగా గుర్తు పెట్టుకోబోయినా పైకి చెప్పవలసి వొచ్చేసరికి 'భారత ప్రభుత్వం బడ్జెట్ విధానం... కొల్లగొడుతోంది' అనే ముక్కలు తప్ప, ఏం కొల్లగొడుతోందో, ఎలా కొల్ల కొడుతోందో, చెప్పాలంటే అర్థం కావడం లేదు.

రెండు నిముషాలు గడిచినా ఎవ్వరూ ముందుకు రాలేదు.

జడ్జీ, మళ్ళీ చిరునవ్వు నవ్వి- ''ఇంకో వాక్యం చదువుతాను, చూడండి. ఇది కూడా రాసుకోండి'' అని చెప్పడం మొదలుపెట్టాడు.

''సామ్రాజ్యవాదులు, ప్రధానంగా రష్యా సోషల్ సామ్రాజ్యవాదులకు, ఆధిపత్యవాద చర్యలకు వ్యతిరేకంగా జాతీయ స్వాతంత్ర్యం కోసం అనేక దేశాల్లో పురోగమిస్తున్న పోరాటాల మధ్య 'అలీన వాదుల' చర్యలు బహిర్గతం కావడం అనివార్యం'' - రాసుకున్నారా పోనీ, దీని అర్థం చెప్పండి.''

ఈసారి జనం ఎవరికి వాళ్ళు విడివిడిగా ఆలోచించకుండా అందరి తలకాయలూ ఒకచోటకి చేర్చి, అందరి మేధస్సుల్నీ సమిష్టి కృషిలో పెట్టి గుడగుడలాడుకున్నారు. విప్లవకారులు సరిగా రాయలేదనే ఆరోపణని తిప్పి కొట్టాలని జనం చాలా చిత్తశుద్ధితో ప్రయత్నించారు గానీ, ఒకరు చెప్పిన అర్థం ఒకరికి సరిపడలేదు. కాసేపట్లోనే అందరికీ అభిప్రాయ భేదాలొచ్చాయి. ఆ వాక్యం ఒకరికి ఒకలాగ అర్థమై, ఇంకోరికి ఇంకోలాగ అర్థమైంది. పది మందికి పదిహేను రకాలుగా అర్థమైంది. ఒక్కొక్కరికీ రెండేసి, మూడేసి రకాలుగా కూడా అర్థమైంది.

ఒకాయనైతే ఉగ్గుపాలనించీ కమ్యూనిస్టు పేపర్లు చూస్తున్నాడు. ఆయన తాత కమ్యూనిస్టు! తండ్రి కమ్యూనిస్టు! తను కమ్యూనిస్టు! కొడుకు




## భాషా భేదాలు

అవి గ్రాంథిక భాషకు వారసునిగా కొక్కొండ వెంకటరత్నంగారు, వ్యావహారిక భాషకు వారసునిగా కందుకూరి వీరేశలింగం పంతులుగారు పట్టుదల వీడక రచనలు చేస్తున్న రోజులు. గ్రాంథిక భాషకు సంబంధించిన ఇతివృత్తం తీసుకుని వెంకటరత్నం గారు ఒక ప్రహసనాన్ని రచించి అందులో వీరిగాడి పాత్రను ప్రవేశపెట్టి వాడి సంభాషణలను వాడుక భాషలో వ్రాశారు. ఆ నాటకం ప్రదర్శించే రోజున వీరేశలింగంగారికి ప్రత్యేక ఆహ్వానం పంపారు. వీరేశలింగంగారు ఆ నాటకం చూడగానే వీరిగాడి పాత్ర తనని దృష్టిలో పెట్టుకుని వ్రాశారని వెంటనే గ్రహించారు. మరునాటికల్లా వ్యావహారిక భాష ఇతివృత్తంగా తీసుకుని ఒక వ్యంగ్య నాటికను రచించి అందులో నత్తి పాత్రను ప్రవేశపెట్టారు. ఆ నత్తి పాత్ర పేరు కొండిగాడు. సంభాషణలో నీ పేరేమిటిరా అని అడిగినపుడు కొ... క్కొక్కొండిగాడు అంటాడు. వారిద్దరి మధ్య భాషా విషయమై ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని చెబుతారు.

కమ్యూనిస్టు! - బూర్జువా, పెటీ బూర్జువా, ఫ్యూడల్, సెమీ ఫ్యూడల్‌లాంటి కమ్యూనిస్టు పదజాలం అంతా ఆయనకు కొట్టిన పిండి. కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడల్లా ఆయన వంశం వారంతా విప్లవ పక్షం వేపే మొగ్గుతూ వచ్చారు. అలాంటి వుద్దండుడికే ఆ వాక్యం కొరుకుడు పడలేదు. అర్థమైనట్టే వుండి అర్థం కాదు. అర్థం కానట్టు వుండి అర్థమౌతుంది. అర్థమైందని పట్టుకోబోతే అర్థం కాదు. పాపం ఆ 'విప్లవ వాక్యం' ఆ విప్లవ కమ్యూనిస్టుతో చాలాసేపు దోబూచులాడింది అందీ అందకా.

సాహసించి 'ఏదో ఒక అర్థం చెప్పేద్దామా' అని వుత్సాహపడ్డవాళ్ళు కూడా ఎందుకైనా మంచిదని అందరితోపాటే మౌనం వహించారు.

''ఎవరూ చెప్పరా'' అని జడ్జీ సరదాగా నవ్వాడు. ''ముచ్చటగా మూడో వాక్యం కూడా ఇస్తాను చూడండి! ఇది చిన్నదేలెండి.''

''చైనాలో పార్టీ స్థాపన, జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధం మధ్య కాలంలో అది జరిగింది'' అని చదివి ఇది చిన్న వాక్యమే కాబట్టి తొందరగా చెప్పగలరేమో చూడండి'' అన్నాడు.

జనం ఆ వాక్యం చూసి ఇంకా బెదిరిపోయారు. అందులో ఏదన్నా అచ్చు తప్పుందేమో అనుకుందామా అంటే అది విప్లవకారులు కోర్టులో చదివిందాట్లోదే. అది తమది కాకపోతే విప్లవకారులు మౌనం వహించరు కదా

ఆ వాక్యం వేపు కన్నెత్తి చూడ్డానికి కూడా ఎవ్వరూ ప్రయత్నించలేదు. ఇద్దరు ముగ్గురు మనుషులు విప్లవకారుల వేపు కోపంగా కూడా చూశారు.

జడ్జీ, కొంచెం వెటకారంగా అన్నాడు.

''చూశారా విప్లవ రచనలు ఎంత చక్కగా అర్థమవుతున్నాయో జనాలకి! వీటిలో లోపం ఏమిటంటారు''

''... ... ...''

''ఎవ్వరూ మాట్లాడరా చిన్న పిల్లాడు కాస్త మట్టిముద్ద పట్టుకుని ఒక తలా, పొట్టా, ఒక కాలూ చేసి అక్కడ పడేస్తే అది మనిషి బొమ్మ అవుతుందా ఇంకా ఎన్నో అంగాలు చేరిస్తేగానీ అది మనిషి బొమ్మ అవదు. ఏ అంగం లోపించినా అది అవిటిదై పోతుంది. వుండవలసిన అంగాలన్నీ వుండకపోతే ఒక్కోసారి అది మనిషో, జంతువో కూడా అర్థం కాదు కదా సరిగ్గా అలాగే ఈ విప్లవ వాక్యాలకీ ముఖ్యమైన అంగాలు లేవు. వాటికి ముక్కులూ, చెవులూ, కాళ్ళూ, చేతులూ లేవు. అందుకే అవి అంత కుంటికుంటిగా, అవిటి అవిటిగా వున్నాయి. అసహజంగా అస్పష్టంగా వున్నాయి.

ఇప్పుడు మీకు చూపించానే మూడు వాక్యాలు, వాటిల్లో చిన్న చిన్న దిద్దుబాట్లు చేసి, తప్పనిసరిగా అవసరమైన ఒకటి రెండు అంగాలు తెచ్చి పెట్టి, అవి కాస్త అందంగా తెలుగు భాషలాగా కనపడేట్టు, నేను చెయ్యగలను. కానీ, ఇప్పుడా ప్రయోగాలన్నీ చేస్తూ కూర్చుంటే కోర్టుకి టైము చాలదు.''

''ఫర్వాలేదు, చెప్పండి, చెప్పండి! ఆ వాక్యాలెలా వుండాలో చెప్పండి'' అని చాలా మంది వుత్సాహంతో గందరగోళంగా అరిచారు.

''ముందు మూడో వాక్యం చెప్పండి'' అన్నారు దాన్ని చూసి మరీ బెదిరిపోయిన వాళ్ళు.

జడ్జీ, తల పంకించి- ''సరే, ముందు మూడో వాక్యమే చూడండి! ఇలా వుండాలి అది.''

''చైనాలో పార్టీ స్థాపనకీ, జపాన్ వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధానికీ గల మధ్య కాలంలో అది జరిగింది''- ఏం తేలిగ్గా అర్థమైంది కదా ఇప్పుడు''

జనం మొహాలకి కొంచెం కళ వచ్చింది.

''ఇంకా సరిగా చెప్పాలంటే ఈ వాక్యంలో 'వ్యతిరేక', ప్రతిఘటనా, అనే విశేషణాలు ఒకచోట వాడకూడదు. 'జపాన్ వ్యతిరేక యుద్ధం' అని గానీ, 'జపాన్ ప్రతిఘటనా యుద్ధం' అని గానీ అంటే చాలు. లేకపోతే ఇది ఇంకో తప్పుకి దారితీస్తుంది. ఏదో ఇలాంటి వాటిని చూసీ చూడనట్టు వూరుకోవచ్చునుకోండీ. అంత కొంపలంటుకోవు''.

''మొదటి వాక్యం గురించి కూడా చెప్పండి'' అన్నారు కొందరు విడిచిపెట్టకుండా.

జడ్జీ, దాన్ని ఇలా సవరించి చెప్పాడు.

''ఆర్థికాభివృద్ధి పేరుతో ప్రభుత్వం అనుసరిస్తున్న బడ్జెట్ విధానమూ, పారిశ్రామిక విధానమూ కలిసి, దేశ వనరులను కొల్లగొట్టడానికి వీలుగా సామ్రాజ్యవాద గుత్త పెట్టుబడికీ, భారత దళారీ బూర్జువా భూస్వామ్య వర్గాలకీ అసంఖ్యాకమైన రాయితీలు కల్పిస్తూ, అదే సమయంలో ఇటు అధిక ధరలతోటీ, అధిక పన్నుల తోటీ, లోటు బడ్జెట్ విధానంతోటీ కోట్లాది పీడిత ప్రజలను కొల్లగొడుతున్నాయి.'' - మొదటి రూపానికి ఎన్ని సవరణలు చేస్తే ఈ రూపం వచ్చిందో అర్థం చేసుకోండి. మొదటి దాంట్లో 'క్రియ' కూడా కర్తకి తగినట్టు లేదు. 'కొల్లగొడుతున్నాయి' అనవలసిన దానికి 'కొల్లగొడుతోంది' అన్నారు. అంటే ఈ వాక్యం రాసిన వ్యక్తి, వాక్యం చివర కొచ్చేసరికి మొదటేం రాశాడో మరచిపోయాడన్నమాట! రెండోసారి చూసుకుంటాడా అంటే అదీ లేదు...

సరే నేనిక ముందుకు సాగాలి''- అని కొంచెం కోపంగా విప్లవకారులవేపు చూశాడు - ''మీ భాషనిండా సంస్కృత పదాల బెడద ఏమిటి ప్రత్యామ్నాయం, స్ఫూర్తి, ప్రయుక్తం, తదానుషక్తం, ప్రాతికూల్యం, తద్విరుద్ధం, బహిర్గతం, అనివార్యం- ఈ మాటలు నిజంగా అందరికీ అర్థమవుతాయనుకుంటున్నారా మీరు ప్రజల కోసం రాస్తున్నామని చెప్పుకుంటారు. ప్రజలకర్థమయ్యే మాటలతో, ప్రజలకర్థమయ్యే పద్ధతిలో రాయరేం సంస్కృత పదాలు గుప్పించి, పెద్ద పెద్ద వాక్య విన్యాసాలు చేస్తేనే విప్లవకారులయ్యేటట్టయితే సంస్కృత పండితులంతా విప్లవకారులే. ప్రజల కర్థం కాని వాటి మీద మోజు వదిలించుకోకపోతే మీరు ప్రజలకేం నేర్పగలుగుతారు

'లేక', 'పట్ల', 'రీత్యా', 'యొక్క' లాంటి మాటలు కూడా తెలుగు వాడుక భాషకి పనికి వచ్చేవి కావు. అలాంటివి మాట్లాడే భాషలో ఎక్కడన్నా వుండడం చూశారా మీరు రాతలో మరీ అవసరమైన చోట ఒకటి రెండుసార్లు వాడితే వాడవచ్చునేమో గాని ప్రతి వాక్యానికీ అంత కృత్రిమమైన మాటలు వాడితే చీదర కాదూ

''చైనా లేక రష్యాలో ఇది వుండదు''- అంటే అర్థం ఏమిటో చెప్పండి.

''చైనాలో గానీ, రష్యాలో గానీ, ఇది వుండదు'' అని చెప్పాలని మీ ఉద్దేశం.

''బల్ల లేక కుర్చీ'' అంటామా

''బల్ల గానీ కుర్చీగానీ'' అంటాం.. అబ్బే! ఇంత సహజమైన విషయాలు నేర్చుకోకపోతే మీరేం పనికొస్తారు''

అన్నట్టు మర్చిపోయాను. నిన్న నేను ఒక సుదీర్ఘమైన గోడమీద ఒక విచిత్రమైన నినాదం చూశాను.

''విప్లవ చైనా వ్యతిరేక వియత్నాం విస్తరణ వాద వ్యతిరేక కంపూచియా ప్రజల వీరోచిత పోరాటాన్ని బలపరచండి!''- ఇదీ ఆ నినాదం!

''నేను పెద్దవాణ్ణి కాబట్టి కాస్త ఓపిగ్గా ఆ గోడ దగ్గిర చేరి ఆ నినాదం అంతా నాలుగుసార్లు చదివాను. అప్పటి నించీ ఆలోచిస్తున్నాను దాని అర్థం ఏమిటా అని. 'చైనాకి వ్యతిరేకమూ, వియత్నాం విస్తరణ వాదానికి వ్యతిరేకమూ అయిన కంపూచియా' అనుకోవాలా అలాంటి అర్థం తీస్తే తప్పవుతుందే! కంపూచియా, చైనాకి వ్యతిరేకం కాదు. మరి ఎలాగబ్బా అని సాయంత్రం దాకా ఆలోచించి మా పక్కింటి తెలుగు మేష్టారిని పిలిచి- ఆయనకి కంపూచియా అంటే చాలా ఇష్టం లెండి, రాజకీయాలన్నీ తెలిసిన వాడే. ఏం, ఆయన్ని పిల్చి- 'మేష్టారూ! ఒక పొడుపు కథ వేస్తానండీ. విప్పుతారా'' అన్నా.

ఆయనకి పొడుపు కథల సరదా జాస్తి. ఎంతెంత కఠినాతి కఠినమైన కథలైనా చిటికెల్లో విప్పేస్తారు. ''ఓ, చెప్పండీ'' అని గంతేశారు మేష్టారు.

''విప్లవ చైనా వ్యతిరేక వియత్నాం విస్తరణ వాద వ్యతిరేక కంపూచియా!... వూ, విప్పండి దీన్ని!'' అన్నా.

మేష్టారు కాస్సేపు తలకాయ కిందకీ మీదకీ కొట్టుకుని- ''ఒక గంట గడువిప్పిస్తారా'' అని ప్రాధేయపడ్డారు.

గంటలో తేలుతుందా నేను పన్నెండు గంటల నించీ మిడుకుతున్నానునే! ''సరే, రెండు గంటలు తీసుకోండి'' అన్నా.

రెండో గంట చివర ఆయన మొహం వెళ్ళాడేసుకు వొచ్చి- ''అయ్యా! లాభం లేదండీ, భారత విప్లవకారులకే ఇది చెల్లు! వారికి నా జోహారు!'' అని వారిని అభినందించి వెళ్ళిపోయారు.

ఒకరకంగా ఇది నాకు సంతోషంగానే వుంది. ఎందుకంటే, ఆ మేష్టార్ని నేనెప్పుడూ పొడుపు కథలు విప్పడంలో ఓడించలేకపోయాను.

పొడుపు కథలు విప్పడంలో ఒక నియమం వుంది. మీకు తెలుసో లేదో! మనం వేసిన కథని ఎదుటి వాళ్ళు విప్పలేకపోతే మనమే విప్పి చూపించాలి. మరి షరతంటే షరతే కదా మేష్టారు నన్నే విప్పి చూపించమంటారని చాలా భయ పడ్డాన్లెండి. కానీ, పాపం ఆయన పొడుపు కథ విప్పడంలో ఇంతకాలానికి ఎన్నడూ లేని 'అపజయం' పొందవలసి వచ్చింది కదా అని కుమిలిపోతూ వెళ్ళిపోయారు. నన్ను విప్పమని అడగడమే మరిచిపోయారు.

విప్లవకారులు వేలు పెట్టిందేదీ నర మానవుడికి అర్థం కాదనే అభిప్రాయానికి నేను ఎప్పుడో వొచ్చేశాన్లెండి. అర్థాల సంగతి వొదిలేద్దాం. నా ఆశ్చర్యం అంతా ఆ నినాదం అంత పొడుగేవిటా అని! అదే ఆలోచిస్తూ కూర్చున్నా.

మార్నింగ్ వాక్‌కి పోతూ ఆ వంద గజాల గోడ పొడుగునా నడిచినా ఆ నినాదం తరగదే! నాలుగుసార్లు ఒక కొస నించి ఒక కొసకి నడిచి ఆ నినాదం మళ్ళీ మళ్ళీ చదివేసరికి నా మార్నింగ్ వాక్ ఆ గోడ దగ్గిరే పూర్తయింది.

గోడలు ఎంత పొడుగుంటే అంత పొడుగూ రాస్తారేమిటయ్యా మీ నినాదాలు

'నినాదం'లోనే అన్ని దేశాల చరిత్రలూ చెప్పేద్దామని ఉబలాటం అనుకుంటానే మీకూ!

## శిరస్సు సాలగ్రామం

కృష్ణా పత్రిక సంపాదకులు, దేశ భక్తులు అయిన ముట్నూరి కృష్ణారావు గారు వొకసారి సపరివారంగా కూచిపూడి దగ్గర వున్న చిన్న గ్రామంలో ఒక సంపన్న గృహస్థు యింటికి వెళ్ళారు. ఆ ఇంటి యజమాని నిష్ఠాపరుడు. అప్పుడే దేవతార్చన ముగించి, అక్కడకు వెళ్ళిన కృష్ణారావు బృందంపై పూజా జలం చిలకరించాడు గృహస్థు. తర్వాత తిరిగి వస్తూ అనుచరులతో కృష్ణారావుగారు ''ఆయన నా మీద తీర్థం ఎక్కువ యెందుకు అభిషేకించారో తెలుసా నా శిరస్సు సాలగ్రామంలో వుండడంవల్ల'' అన్నారు. అందరూ గొల్లున నవ్వారు. కృష్ణారావుగారి పెద్ద తలపాగా లోపల శుభ్రమైన బట్టతల మాత్రమే వుండేది!






తమిళ, కన్నడ భాషల్లో తయారైన చిత్రాలను తెలుగులో డబ్ చేసి ఆర్థికంగా దెబ్బతిన్న నిర్మాతకు మంచి తెలుగు కథను సరాసరి తెరకు ఎక్కించి పుంజుకోవాలనే ఆలోచన వచ్చింది. కొంతమంది శ్రేయోభిలాషులు విశ్వనాథ సత్యనారాయణగారి ''వేయిపడగలు'' తీస్తే సూపర్‌హిట్ అవుతుందని సలహా యిచ్చారు. సరే అని నిర్మాత కవి సమ్రాట్‌ను దర్శించి విషయమంతా వివరించి పారితోషికం సంగతి ప్రస్తావించాడు. విశ్వనాథ వారు ''నా వేయి పడగలకు ఇరవై వేలు ఇవ్వండి'' అని నిష్కర్షగా చెప్పారట. అసలే దెబ్బతిని వున్న నిర్మాత ఆ ధర వినగానే అదిరిపడి- ''ఇరవై వేలు పెట్టి కొని వేయి పడగలు నేనేం చేసుకుంటాను రెండు వేలు ఇచ్చుకుంటాను. ఓ వంద పడగలు ఇప్పించండి'' అన్నాట్ట సవినయంగా.

ఆ పొడుపు కథ అర్థం కాదులెమ్మని వొదిలేశానా అబ్బే! వదల్లేదు. వొదిలేశాననుకున్నాను. ఇంత వయస్సు మీద బడి ఒక తెలుగు వాక్యం బోధ పర్చుకోలేక పోయానే అనే బాధతో నాకూ, పొడుపు కథ విప్పలేక పోయానే అనే బాధతో మా మేష్టారికీ, ఆ రాత్రి రెండు గంటలదాకా నిద్రే పట్టలేదు. అర్ధరాత్రి ఎవరో తలుపు కొడితే ఒక్క పిలుపుతోటే చెంగున లేచి తలుపు తీశాను. మేష్టారు చేటంత మొహం చేసుకుని వొచ్చి- తలుపు గొళ్ళెం తియ్యగానే మొహం తలుపు సందులో పెట్టి- చైనాని ''వ్యతిరేకించే వియత్నాం యొక్క విస్తరణ వాదాన్ని వ్యతిరేకించే కంపూచియా యొక్క ప్రజల పోరాటాన్ని బలపర్చండి!'' అని చెప్పేసి బయట వరండా మీద వున్న పడక్కుర్చీలో పడి నిద్రపోయారు, నేను తలుపు బార్లా తెరిచే సరికి.

అదుగో! అప్పుడర్థమైంది నాకు అసలు రహస్యం!

కంపూచియాని బలపర్చాలి!

ఆ కంపూచియా ఎలాంటిదీ వియత్నాంని వ్యతిరేకించేటటువంటిది!

ఆ వియత్నాం ఎలాంటిదీ- చైనాని వ్యతిరేకించేటటువంటిది!

ఆ చైనా ఎలాంటిదీ- ఇలా చెప్పుకుంటూ ఎంతదూరం పోతారు 'వియత్నాం దురాక్రమణకు గురియైన కంపూచియాని బలపరచండి' అంటే చాలదా మూడో దేశం సంగతి ఎందుకు అక్కడ ఓహో! వియత్నాం చరిత్రా, చైనా చరిత్రా, కంపూచియా చరిత్రా, ఆ గోడమీదే చెప్పెయ్యాలని ఉత్సాహమా మీకు! మరైతే క్యూబా చరిత్రా, సూడాన్ చరిత్రా, తూర్పు జర్మనీ చరిత్రా, కొరియా చరిత్రా కూడా అందులోనే ఇరికించెయ్యక పోయారా అప్పుడు, గోడ వెంట నా మార్నింగ్ వాక్ ఒక్క ట్రిప్పుతోటే పూర్తైపోయేది- ఏపని చేసినా కొంచెం ఆలోచించి చెయ్యండయ్యా!

గోడమీద రాసేది నినాదాలా, వ్యాసాలా 'నినాదం' అంటే సూటిగా అర్థమవుతూ చిన్నగా ఉండి, నోటికి పట్టాలి. లేకపోతే జనం ఏంగుర్తు పెట్టుకుంటారు.''

కోర్టు జనంలో చిన్న కలకలం బైల్దేరింది. అక్కడికొచ్చిన వాళ్ళలో చాలా మంది విప్లవకారుల మీద అభిమానం వున్నవాళ్ళే. ఒకటిరెండు విప్లవ పత్రికలకు చందాలు కట్టిన వాళ్ళే.

''నేను చాలా పత్రికలకు చందాలు కడతాను గానీ, చదవను'' అన్నాడొకాయన, పక్క వాళ్ళతో.

''ఎందుకు చదవరూ'' అని ఒక పక్కాయన కొంపలు మునిగిపోతున్నట్టు కంగారు పడ్డాడు.

''చందాలంటే కమ్యూనిస్టులకి కొంచెం డబ్బు సర్దుబాటుగా వుంటుందని కడతాం గానీ, పత్రికలు చదవడం ఎందుకూ'' అని తెల్లబోయాడు మొదటాయన.

''అయ్యో! మీ అభిప్రాయం తప్పండీ, చందాలిచ్చి వూరుకుంటే చాలదు.



## అభినవ కృష్ణదేవరాయలు

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు అటారు. ''మిగిలిన కవిమిత్రులంతా రాజా వారి తోటలో గున్నమావి నీడలో కూర్చుని కవిత్వం రాసుకుంటున్నారు. నేను మాత్రం నా గిరజాల జుత్తుకు నూనె రాసుకుంటూ కూర్చున్నా.''

పైకి సౌమ్యంగా కనిపించినా గడుసుతనం వుంది వారి మాటలలో.

మొట్టమొదటి తెలుగు ఆస్థాన కవి చెళ్ళపిళ్ళ వారు అస్తమించినప్పుడు దేవులపల్లి వారింట్లో కొందరు కవులున్నారు. ఆస్థాన కవి స్థానం ఈసారి ఎవరికి వస్తుంది అన్న ప్రశ్న వచ్చింది. ''మీకు కావాలా'' అంటే ''మీకు కావాలా'' అని కవులు ఒకరినొకరు పృచ్ఛించుకుంటున్నారు. కృష్ణశాస్త్రిగారిని కూడా ''మీకు కావాలా'' అని ఎవరో అడిగారు. అందుకు ఆయన ''మీ దయ వల్ల నేనే ఇద్దరు ఆస్థాన కవులను పోషించగలను'' అన్నారు. అప్పటికి ఆస్థాన కవి జీతం నెలకు తొంభై రూపాయలు కూడా లేదు.

పత్రికలు చదివి ఆ భావాలు నేర్చుకోవాలి' అని కళ్ళింతంత చేశాడు రెండో ఆయన.

''మరి ఆ సంగతి వాళ్ళు నాకెప్పుడూ చెప్పలేదే. పేపరిస్తారు. డబ్బు పట్టుకు పోతారు. 'చదివావా' అని ఒక్కసారీ వాకబు చెయ్యలేదే నన్ను! ఒక్కోసారి డబ్బు ముందేపట్టుకుపోతారు. పేపర్లివ్వరు, మరి, తప్పకుండా చదవ వలసి వుంటే పేపర్లివ్వకుండా వుంటారా పేపర్లు చదవక్కర లేదనుకుంటున్నానే నేనూ'' అని 'పేపర్లు చదవాలనే' మాట నమ్మలేకపోతున్నాడు మొదటాయన.

''ఏం మనిషివయ్యా నువ్వు వాళ్ళు చెప్పకపోతే మాత్రం ఆ మాత్రం తెలీదా'' అని విసుక్కున్నాడు పక్కాయన.

''అయితే తప్పకుండా చదవాలంటారా''

''అయ్యే చదవాలయ్యా''

''అయితే సరే, ఇక నించీ చందాలు మానేస్తాను''

''అయ్యో! అయ్యో!'' అని పక్కాయన మొత్తుకుంటున్నా వినకుండా మొదటాయన జడ్జీవేపు మొహం తిప్పేశాడు.

జడ్జీ, మళ్ళీ కేకలేస్తున్నాడు విప్లవకారుల్ని. ''ఏమాట కే అర్థం వస్తుందో కూడా తెలీదే మీకూ!'' అని విసుక్కుంటున్నాడు- ''విప్లవ కారులు ప్రజల్లో 'చాప కింద నీరు' లా ప్రవేశించారంటారు ఒకచోట! పోలీసులు ప్రజల్ని 'చితక దన్నారం' టారు ఇంకోచోట! తెలుగేనా అని, ఇది

బూర్జువా పేపర్ల వాళ్ళు చూడండి, ఎంతెంత విషాదకరమైన విషయాలైనా పరమ వెకిలితనంగా వర్ణిస్తూ వుంటారు. ఘోరమైన రైలు ప్రమాదం గురించి రాస్తూ 'పది పెట్టెలు బోల్తాకొట్టాయి.'' అంటారు. ''వంద మంది ప్రయాణీకులు టిక్కట్టు పుచ్చుకున్నారు.'' అంటారు. రైలు పడి పోయి ఎన్నో వందల మంది విషాదంలో మునిగిపోతే వీళ్ళకదో హాస్య వార్త అయినట్టు వర్ణిస్తారు.

భర్త, భార్యని ఖూనీ చేస్తే అదీ హాస్య వార్తే వాళ్ళకి!

పోలీసు కాల్పుల్లో పేద ప్రజలు మరణిస్తే అది మరింత హాస్య వార్త! ప్రజల బాధల్లోనే హాస్యం చూస్తారు వాళ్ళు.

మీరు అలా కాదు గదా! అయినా మీరూ ఆపనే చేస్తున్నారు. ప్రజల్ని కొట్టడం సంతోషం కలిగించే పని అయినట్టు 'పోలీసులు ప్రజల్ని చితక బాదారు' అనొచ్చా

ఏ మాట వాడితే ఏ అర్థం వొస్తుందో తెలుసుకోకపోతే మీరు చెప్ప దల్చుకున్నది ఎన్నో అపార్థాలకు దారి తీస్తుంది కదా

జనంలో ఒకాయన విప్లవ పత్రికలు కొనేవాళ్ళతో సంభాషిస్తున్నాడు. ''మీరే పత్రిక కొంటారు శ్రద్ధగా చదువుతారా లేదా!'' అంటూ.

విప్లవ పత్రికలు కొనే ఒకాయన, ''బూర్జువా పేపర్లంటే మా ఆవిడకి నచ్చవు. ఈ పేపర్లే ఇష్టం. ఈ పేపర్లు సరిగా రాకపోతే మా ఆవిడ విలవిలల్లాడి పోతుంది.'' అంటున్నాడు.

''అంత శ్రద్ధగా చదువుతుందా ఆవిడ'' అని మొదటాయన ఆశ్చర్య పడ్డాడు.

''చదవడానిక్కాదులెండి, అలమారుల్లో డబ్బాలకింద వేస్తుంది.. మా ఆవిడకి శుభ్రం పిచ్చి ఎక్కువ. పెంకుటి కొంపేమో మాది, ఎంత దులిపినా జలజలాదుమ్ము రాల్తూనే వుంటుంది. శనివారం శనివారం తలంటుకునే ముందు ఇల్లు దులిపేపని పెట్టుకుంటుంది ఆవిడ. విప్లవ పత్రికల సైజు మా అలమార్లకి చక్కగా సరిపోతుందని ఆవిడ విప్లవకారుల్ని చాలా మెచ్చుకుంటుంది. అలమారుల్లో అరలన్నిటికీ చాలడం లేదని ఈ మధ్య ఇంకో పేపరు కూడా తెప్పించమని గొడవ చేస్తోంది. మా అలమారు అరల సైజుకి సరిపోయే


## స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ఆంధ్రప్రదేశ్



ప్రియతమ నాయకులు, ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారితో డా. బి. శ్రీరామమూర్తి

నిరుపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వినూత్న పథకాలు చేపట్టిన శ్రీ చంద్రబాబునాయుడు గారి పాలనా సామర్థ్యం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకం.

సర్వ సామాన్య జనుల అభివృద్ధే ధ్యేయంగా "జన్మభూమి", వెనుకబడిన కులాల సంక్షేమానికి "ఆదరణ", షెడ్యూల్డు కులాల జీవితాలలో వెలుగు నింపేందుకు "ముందడుగు", ముస్లిం మైనారిటి మహిళల్లో వెలుగు నింపేందుకు "రోష్ని", గిరిజనుల సామాజిక అభివృద్ధే ధ్యేయంగా "చైతన్య", మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా వారి జీవితాలు ప్రకాశవంతమయ్యేందుకు "డ్వాక్రా", "దీపం" పథకాలు దిగ్విజయంగా అమలుచేసి, ప్రస్తుతం 1000 కోట్ల రూపాయలతో మురికివాడల అభివృద్ధికి "వెలుగు", 100 కోట్ల రూపాయలతో "అక్షర సంక్రాంతి" లాంటి పథకాలు అమలు చేయుచున్న ప్రియతమ ముఖ్యమంత్రికి కొండంత అండ ప్రజలేనని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ...

**Dr. B.SREERAMA MURTHY**
M.B.B.S. M.S. D.L.O. FCCP
Trained in
Micro Ear Surgery (Germany)
Skull Base Surgery (Switzerland)
**Rayalaseema ENT, Head & Neck Hospital**
6/725-2, Sankarapuram
CUDDAPAH



## పింగళి విశ్వనాథ

అవి ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు విజయవాడ ఆకాశ వాణిలో ప్రసంగ ప్రయోక్తగా పనిచేస్తున్న రోజులు. ఒకరోజు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు నన్నయ కవిత్వ తత్వంపై ప్రసంగించడానికి ఆకాశవాణి కేంద్రానికి వచ్చారు. స్టూడియోలో ప్రసంగ కార్యక్రమాన్ని ముగించుకుని విశ్వనాథ బయటకు వస్తున్న సమయాన ఆచార్య పింగళి కుర్చీ వేసుకుని విశ్రాంతిగా వరండాలో కూర్చుని వున్నారు. విశ్వనాథ వారు వస్తూనే ఆయనను వుద్దేశించి ''నా ప్రసంగం వినడానికి కూర్చున్నట్లున్నారు'' అన్నారు రవ్వంత కొంటెతనం తొంగిచూచేలా. అది గమనించిన పింగళి వారు ''అబ్బే! అదేం కాదు రిక్షా కోసం కూర్చున్నాను. ఇప్పుడే కబురు చేశాను. వస్తుండాలి'' అంటూ గేటు వైపు చూపు సాగించారు. ప్రతిభా సూక్తులు సౌహార్దతతో సంభాషించుకున్నా, స్పర్ధతో కవ్వించుకున్నా స్ఫూర్తి మంతంగానే వుంటుందనడానికి ఇదొక ఉదాహరణ.

పేపరేదన్నా వుంటే చూసి చందా కట్టాలి. లేకపోతే ఆ పాతదే రెండు కాపీలు తెప్పించాలి. దానికే పేజీలు పెంచితే బాగుంటుంది. సరిగ్గా టైమ్ ప్రకారం రాదండీ అది. శనివారం నాటికన్నా రాకపోతే మా ఆవిడతో గోల'' అని వాపోతున్నాడాయన.

''శనివారం నాడే తలంటుకోవాలా మంగళవారంనాడు అంటుకోరాదూ'' అని చాగులాంటి ప్రశ్న లేవదీశాడొక యువకుడు.

''ఆడవాళ్ళకి చెప్పలేమండీ. వాళ్ళ తిక్క వాళ్ళదే. చెప్పినట్టు వినరు.'' అన్నాడు మొదటాయన. పాపం పెళ్ళాం తిక్కతో ఎంత విసిగిపోయాడో గానీ.

''ఆడవాళ్ళకి తిక్కనేమాట... నిజమేగాని, ఎంతైనా తలంటు మాత్రం శనివారంనాడు బాగుంటుంది. మంగళవారం నాడేం బాగుంటుంది ఏడిసినట్టుంటుంది. కమ్యూనిస్టులు ఆడవాళ్ళ మెప్పు పొందాలంటే వాళ్ళ పేపర్లు శుక్రవారం సాయంత్రానికో, శనివారం పొద్దున్నకో వచ్చేసేలాగా చూసుకోవాలంటారా''

''అంతేకాదు, వాళ్ళ పేపర్ల సైజు మార్చకుండా వుంచుకోవాలి.''

''సైజెందుకు మారుస్తార్లెండి- తలంటు మాత్రం శనివారంనాడే బాగుంటుంది.''

విప్లవకారుల అభిమాని అయిన ఒక యువకుడు జనం మాటలకు తల ఝాడిస్తూ విలవిల్లాడిపోతున్నాడు. విప్లవ పత్రికల్ని డబ్బాల కింద వేసే పని శనివారంనాడు చెయ్యాలా, మంగళవారంనాడు చెయ్యాలా అని తర్క వితర్కాలు చేస్తోన్న ఈ జనంతో దేశానికి విప్లవం వస్తుందా- అని నిర్ఘాంతపడిపోతున్నాడు.

నిజానికి అతడు నిర్ఘాంతపడవలసింది, ''ఈ జనంలో విప్లవం వస్తుందా' అని కాదు. ''విప్లవ పత్రికల్ని డబ్బాల కింద వేసుకునే గతి జనానికి పట్టించిన ఈ విప్లవ కారులతో విప్లవం వొస్తుందా'' అని! అలా నిర్ఘాంతపడితే మహా బేషుగ్గా వుండేది. నిర్ఘాంతం ఎందుకు పడాలో, ఎందుకు పడకూడదో తెలీకుండా తప్పు తప్పులుగా నిర్ఘాంతపడే వాళ్ళతో మాత్రం విప్లవం వొస్తుందా అని!

''అది కాదండీ! కొత్త పత్రికలు వొచ్చీరాగానే అలమారుల్లో వేసెయ్యడం తప్పండీ! ఒకసారి చదివి, పోనీ అప్పుడు...''

''మీరన్నది మంచి మాటేగానీ, మొదట్లో ఆ పనే చేశామండీ. పాపం మా ఆవిడ సరదా పడి చదవాలని చూసింది. దాని చదువు నా ప్రాణాల మీద కొచ్చింది. లైను లైనుకీ నన్ను పట్టుకొనేది అర్థాలు చెప్పమని. నాకు మాత్రం తెలిసేడిస్తేనా! ఆ మాట ఆడవాళ్ళతో ఎలా అంటా చెప్పండి ''కాస్త ఆడవాళ్ళ కర్థమయ్యేట్టు రాయండీ'' అని పార్టీ వాళ్ళతో అన్నాను.

''విప్లవం అంటే అంతే మరీ. ఇవన్నీ పెద్ద పెద్ద సమస్యలు. ఆడవాళ్ళకి సరిగా అర్థం కావులెండీ- అన్నారు. ఆడవాళ్ళకే కాదు నాకు అర్థం కావడం లేదని ఎలా చెప్పను సిగ్గేసి వూరుకున్నాను కొన్నాళ్ళు. తర్వాత ఆ మాటా చెప్పాను. అలాగే చూద్దాంలెండి'' అన్నారు. ఏం చూశారోగానీ... ఆ తర్వాతా అర్థం కాలేదు''

ఒక విద్యార్థి ఆవేశంగా- ''అవును, నా పరిస్థితీ అలాగే వుంది. పత్రికలు అర్థం కావడం లేదని పైకి చెప్తే నాకే భాష రాదనుకుంటారేమోనని ఇన్నాళ్ళూ భయపడి వూరుకున్నాను. అసలు రాసేవాళ్ళకే భాష రాదని ఇప్పుడు తెలిసింది. ఏడాది నుంచీ నాకో వాక్యం అర్థంగాకుండా వుంది ఎవర్నడిగినా చెప్పలేకపోతున్నారు'' అన్నాడు గబగబా, ఎవరి మీదో కోపం వున్నట్టు.

''ఏమిటేమిటా వాక్యం'' అని చాలామంది ఉత్సాహంగా గుమిగూడారు.

''మధ్య ప్రాచ్యంలో రెండురకాల వైరుధ్యాలు మూడు రకాల శక్తుల మధ్య ఘర్షణ వున్నది''- విన్నారా ఎన్ని రకాలుగా తిప్పినా అర్థం చేసుకోలేకపోతున్నాను దీన్ని. ఆ వ్యాసంలో వున్న సందర్భాన్ని బట్టి కూడా దీని అర్థం కనిపెట్టలేకపోతున్నాను'' అంటూ కుర్రాడు బిక్కమొహం వేశాడు.

అంతలో జడ్జీ కోపంగా ఏదో అంటోంటే అందరూ ఒక్కసారి గమ్మున వూరుకున్నారు.

''అన్నిటికంటే చిర్రెత్తుకొచ్చే పని ఒకటి చేస్తారయ్యా మీరూ. దోపిడీ వర్గాలకు సేవచేసే మంత్రుల్ని పట్టుకుని వాళ్ళ పేర్ల ముందు శ్రీలు వుపయోగిస్తారెందుకు... శ్రీ ఆ మంత్రిగారు, శ్రీ ఈ మంత్రిగారు అని వాళ్ళకి మర్యాదలా ... అబ్బే! లాభం లేదయ్యా మీతో. భాషలో మీరు చేసే ఘోరాలన్నీ

వర్ణించాలంటే పదిహేను రోజులు పడుతుంది. తెలుగు భాషని మీరెల్లా ఖూనీ చేస్తారో నాకు వొళ్ళు మండి నప్పుడల్లా నోట్ చేస్తున్నాలెండి. ఖాళీ చూసుకుని పెద్ద వ్యాసం రాస్తాను. మీ రిప్పుడు చెప్పానే, 'బడు, బడు'ల వాడకం గురించీ, దీర్ఘాలు పెట్టకపోడం గురించీ, విభక్తి చిహ్నాల లోపం గురించీ- ఇవే కాదు, ఇంకో వంద పాయింట్లున్నాయి చెప్పాలంటే.

మీరు మాత్ర భాషని ఇంత ఒంట పట్టించుకో లేదేమా అని మళ్ళీ ఆశ్చర్యం నాకు!

మీరు తెలుగిళ్ళల్లో పెరగలేదా తెలుగుదేశంలో బతకడం లేదా పాత తెలుగు రచయితలెవర్నీ చదవలేదా పాత రచనలూ, పాత అనువాదాలు ఎంతో హాయిగా వుంటాయే! అవి చదివితే భాష విషయంగా ఎన్నో జాగ్రత్తలు నేర్చుకోవచ్చునే! పోనీ మీరు గిడుగురామ్మూర్తి పంతులు గార్నయినా చదవలేదా భాషగురించి ఎన్ని మంచి విషయాలు చెప్పాడాయన! సంస్కృత పండితులకైనా నేర్పగలిగాడు గానీ మీకు నేర్పలేక పోయాడా ఆయన

విప్లవకారులు ఎలాంటి భాష వాడాలని మావో అన్నాడో అదన్నా చదివారా పోనీ! నోరు తెరిస్తే ''మావోయిస్టులం'' ''మావోయిస్టులం'' అంటారు మీరు. భాష సరళంగా వుండాలని ఎంతనెత్తి కొట్టుకుని చెప్పాడయ్యా మావో!

## మల్లెలు మాత్రం పువ్వులు కావా!



''మా తెలుగు తల్లికీ-మల్లె పూదండ'' గేయకర్త అయిన శంకరంబాడి సుందరాచార్యగారికి కడపలో భారీయెత్తున సన్మానం ఏర్పాటు చేశారు. ఆనాటి సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ మల్లెమాల, కవిగారి పేరును సుందరంబాడి శంకరాచార్యగా మార్చి మాట్లాడడం ప్రారంభించారు. ఆ మార్పు తెలియకుండానే జరిగిపోయి ఆయన నోటి వెంట పదే పదే వినిపించసాగింది. మొదటి వరుసలో కూర్చున్న ఒక శ్రోత ''పొరపాటును మల్లెమాలకు చెప్పండి. ప్రతిసారీ సుందరంబాడి శంకరాచార్య అని అంటున్నారు'' అని చెవిలో పక్కనున్న మరో బాధ్యత గల శ్రోతకు చెప్పాడు. ''పోనిస్తురూ మల్లెమాల ఎలా బాదినా - బాడీ మిగిలే వుంది కదా, మార్చకపోయినా నష్టం అట్టేలేదులెండి'' అన్నారు బాధ్యత గల ఆ మరో శ్రోత. మొత్తం మీద సభ దిగ్విజయంగానే ముగిసింది.

ఆ మాట చెప్పింది ఆయనొక్కడేనా ఆయన కంటే ముందు దిమిత్రోవ్ చెప్పాడు. లూసన్ చెప్పాడు. ఇంకెంతమందో చెప్పారు. అందరి నించీ మావో నేర్చుకుని చెప్తే ఆయననించి మాత్రం మీరు నేర్చుకోరా''

యేనాన్‌లో ఒక గోడమీద రాసిన నినాదం చూసి మావో ఏమన్నాడో


ప్రపంచపు నెంబర్ 1 అధునాతన అమెరికా టెక్నాలజీతో

FIRST DIGITAL COLOUR LAB IN RAJAHMUNDRY

SRI SIVARAMA DIGITAL PHOTO WORLD







మా ప్రత్యేకతలు

★ డిజిటల్ మిక్సింగ్ ఆఫ్ ఫోటోస్
★ క్రియేటివ్ బ్రోచర్ డిజైనింగ్
★ బ్లాక్ & వైట్ టు కలరింగ్ ఆఫ్ ఫోటోస్
★ వెడ్డింగ్ టెంప్లెట్స్
★ ఇన్విటేషన్ కార్డ్స్
★ గ్రీటింగ్ కార్డ్స్ & విజిటింగ్ కార్డ్స్
★ ప్రింట్స్ ఫ్రమ్ డిజిటల్ కెమెరా
★ ప్రింట్స్ ఫ్రమ్ జిప్, ప్లాపీ, సి.డి.
★ మీ పాత ఫోటోగ్రాఫులను ప్లాపీ, సి.డి.లలో భద్రపరచు సౌకర్యము

SRI SIVARAMA COLOUR LAB

Opp. TALUK OFFICE, RAJAHMUNDRY, Ph: 420062

## చెళ్లపిళ్ల చెణుకులు



ఆంధ్ర నాటక కళా పరిషత్తు పక్షాన 1948లో శతావధాని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి గారికి విజయవాడలో సన్మానం జరిగింది. అప్పుడు వారు ఆస్థాన కవి కూడా! వారు విజయవాడలోనే నివాసం వుంటున్నారు. సన్మాన సభ అయిపోయిన తర్వాత చెళ్ళపిళ్ళ వారి శిష్య ప్రశిష్యులంతా వారితో కలసి గ్రూప్ ఫోటో తీయించుకోవాలని ఉబలాట పడ్డారు. శాస్త్రి గారు అప్పటికి లేచి నడిచే స్థితిలో లేరు. మెల్లగా వారిని కుర్చీలో కూర్చోబెట్టి ఇంట్లోంచి బయటకు తీసుకువచ్చారు. చుట్టుప్రక్కల జనం చాలా మంది పోగయ్యారు. ''పాపం... ఎప్పుడు...'' అన్నారు కొందరు విచారం వ్యక్తం చేస్తూ.

''లేదు, లేదు, మేం ఫోటో తీయించుకుంటున్నాం'' అని శిష్యులు వారికి చెప్పి పంపించివేశారు. ఫోటో తీశాక శాస్త్రి గారి కుర్చీని పల్లకిలాగా మోసుకుని లోపలికి వెళ్తుంటే ''ఫర్వాలా, నేను పోయానని తెలిస్తే ఒక వంద మంది వస్తారు'' అన్నారట ముసిముసిగా నవ్వుతూ.

తెలుసా ''ఈ నినాదం రాసినాయన 'దీన్ని సామాన్య జనం అర్థం చేసుకోకుండా చేస్తాను చూడండి' అని ప్రతిజ్ఞ పట్టినట్టున్నాడు. ఆయన వుద్దేశమేమిటో ఇంత కన్నా ఇంకోలా అనుకుందామంటే సాధ్యం కావడం లేదు.'' అన్నాడు.

రాసిందాన్ని ప్రజలకు అర్థం గాకుండా చెయ్యాలని చైనాలో ప్రతిజ్ఞ పట్టినాయనే మీకు గురువన్నమాట!''

జనంలో కొంచెం నవ్వుల సందడి రేగింది.

''తమ రాతలు ఇతరులకు అర్థం గాకుండా వుండాలనుకున్న వాళ్ళే అలా రాస్తారని మావో అనేకసార్లు నిర్మొహమాటంగా విమర్శించాడు. ''మన వ్యాసాలు ఎవరి కోసం మన ఉపన్యాసాలు ఎవరికోసం ఎవరికి అర్థం కావాలి అవి'' అనే విషయాలు చాలా గట్టిగా పట్టించుకోవాలన్నాడు.

విదేశీ భాషల లక్షణాల్ని యాంత్రికంగా వాడకూడదన్నాడు. మీరు చీటికీ, మాటికీ 'చెప్పబడ్డాం', 'అడగబడ్డాం' అంటూ వుంటారే, ఆ 'పాసివ్ వాయిస్' వాడడం విదేశీ భాష లక్షణమే.

రాసే వాళ్ళలో కొంతమందైతే తమకు చాలా భాష తెలుసని ఇతరుల ముందు గొప్ప ప్రదర్శించడం కోసం పెద్ద పెద్ద పదాలు గుప్పిస్తూ, సుదీర్ఘ వాక్యాలు రాయడం చేస్తున్నారాయన. అలాంటి లక్షణం [illegible] కూడా వున్నందుకే వాళ్ళని [illegible] చాడు.

దిమిత్రోవ్ మాత్రం ఎంత మంచి మాటలు చెప్పాడనీ! నాకు దిమిత్రోవ్ అంటే చాలా ఇష్టం లెండి. ఆయన, ప్రజల్ని నిజంగా ప్రేమించిన విప్లవ కారుడు.

''విప్లవకారులు రాసే కరపత్రాలూ, వ్యాసాలూ, తీర్మానాలూ, సిద్ధాంత విషయాలు చాలా భారమైన భాషతోటీ, కఠినమైన శైలితోటీ వుంది. కార్యకర్తల మాటకేమొచ్చే, పార్టీలో పెద్ద పెద్ద నాయకులకే అర్థం గాని పరిస్థితిలో వుంటున్నా'' యన్నాడు దిమిత్రోవ్.

నేనంటానూ- ఒకడు రాసింది రెండో వాళ్ళకి అర్థం కాలేదంటే ఫర్వాలేదు. ఘన వాళ్ళలో అయితే ఎవళ్ళు రాసింది వాళ్ళకే అర్థం కాదు. అల్లాంటి కేసులూ వున్నాయి నా దగ్గిర.

సరే, దిమిత్రోవ్ ఇంకా ఏమన్నాడంటే- విప్లవకారుడు ఒక విషయం రాసేటప్పుడు తనని అర్థం చేసుకుని, తనని నమ్మి, తనని అనుసరించవలసిన,

## పాణిగ్రహణం



అలవోకగా చలోక్తులు విసరడంలో ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారికి ఎవరూ సాటిరారు. రాష్ట్రంలో సాంఘిక సేవకు అంకితమైపోయిన కొందరు ప్రముఖులకు గుర్తింపుగా బిరుదులు ఇవ్వాలని నిర్ణయించి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అందులో ఆంధ్రరత్న కూడా సభ్యుడుగా వున్నారు. ఎవరెవరికి ఏయే బిరుదులు ఇస్తే బాగుంటుందో చర్చిస్తున్నారు.

ప్రముఖ సాంఘిక సేవకురాలు దువ్వూరి సుబ్బమ్మగారికి ''దేశ బాంధవి'' అని ఇవ్వాలని నిర్ణయించారు. అంతా బాగానే వుందన్నారు. మరో దేశ భక్తునికి 'దేశబాంధవ'' అని ప్రదానం చెయ్యాలని నిర్ణయించారు. వెంటనే దుగ్గిరాల వారు నిలబడి ''మీకు దేశ బాంధవి, దేశ బాంధవ అని యిస్తే వారిద్దరికీ ఏదో సంబంధం వుందని చాలా మంది అపోహపడే ప్రమాదం వుంది. కనుక మార్చండి'' అని సూచించారు. కమిటీ వారి సూచనను పాటించింది.

ఒకసారి జ్వరపడి మంచంలో వున్న దుగ్గిరాల వారిని పరామర్శించడానికి వెళ్ళారు దువ్వూరి సుబ్బమ్మగారు. ఆయనను పలకరించి ''జ్వరం ఎక్కువగా వుందా'' అంటూ చెయ్యి పట్టుకు చూడసాగింది.

''అసలే నేను జ్వరంతో బాధపడుతుంటే పైగా పాణిగ్రహణం కూడానా...'' అన్నారట ఆంధ్రరత్న ఛలోక్తిగా.

# కర్మ గుణపణముల కుప్ప - చిప్పరమ్యభక్తి ఎంతో గొప్పరా!



ఆంధ్ర వాల్మీకిగా వాసికెక్కిన వావిలికొలను సుబ్బారావు గారు ఆశ్రమ జీవితం ఆరంభించిన తర్వాత ''వాసుదాసు'' అని పిలిచేవారు అందరూ. ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని బాగు చేయించాలనే సంకల్పంతో ప్రజల నుంచి లక్ష రూపాయిల దాకా నిధిని పోగు చేసి ఆ దేవాలయ పునర్నిర్మాణానికి చాలా కృషి చేశారు. అయితే ఆయన ఇప్పటి వాళ్ళలాగా తోలు సంచులు, రసీదు పుస్తకాలు పట్టుకుని విరాళాలు వసూలు చెయ్యలేదు. ''నా రాముడి కోసం బిచ్చమెత్తుకుంటున్నాను'' అంటూ ఒక టెంకాయ చిప్ప పట్టుకుని చిల్లర డబ్బులను సైతం ఆయన యాచించి నిధి పోగు చేశారు. ఆ నిధి సమర్పణ ఉత్సవం రోజున ఆ టెంకాయ చిప్ప మీద ప్రశంసా పద్య శతకం చెప్పారు. అందులోంచి మచ్చుకి-

ఆంధ్ర వాల్మీకి హస్తంబు నందు నిలిచి
రూప్యములు వేన వేలుగా ప్రోగు చేసి
దమ్మిడైనను వానిలో దాచుకొనక
ధరణి జాపతి కర్పించి, ధన్యవైతి
కర్మ గుణపణీముల కుప్ప టెంకాయ చిప్ప!

అతి సాదా సీదా మనిషిని దృష్టిలో పెట్టుకోవాలన్నాడు. ఎంత గొప్పమాట అది! కానీ, మనవాళ్ళకి ఎక్కలేదది.

'రాతలో స్పష్టత-స్పష్టత-స్పష్టత వుండా' లని మపాసా అన్నాడు. గోర్కీ కూడా ఏదో అన్నాడు. మరిచిపోయాను.

''ఎలా రాయాలి'' అనే విషయం చర్చిస్తూ లూసన్ ఎంత మంచి మాటలు చెప్పాడయ్యా రాసిందాన్ని కనీసం రెండుసార్లు తిరిగి చూసుకోమన్నాడు. అలా చూసుకుంటే ఎన్నో పొరపాట్లు దిద్దుకోడానికి వీలవుతుందన్నాడు.

మన వాళ్ళకి వెనక్కి తిరిగి చూసుకోడం పెద్ద నామోషీ!

'నేను రాసిందాన్ని తిరిగి చూసుకోను'' అని మన ''మార్క్సిస్టు'' రచయితలు కూడా ప్రకటిస్తూ వుంటారు. ''ఆయన రాసిందాన్ని తిరిగి చూసుకోరు. ఒక్కసారే రాసి పడేస్తారు'' అని వారి శిష్య బృందాలు అదేదో గొప్ప పని అయినట్టు గప్పాలు కొట్టుకుంటూ వుంటారు. చెప్పేవాడికి సిగ్గు లేకపోతే వినేవాడికి వివేకం వుండాలి. మన వాళ్ళకి అదిలేదు. నిజం చెప్పాలంటే, అలాంటి వాళ్ళు, రాసిందాన్ని తిరిగి చూసుకోకపోవడమే మంచిది లెండి. చూసుకుంటే దానికి మరింత జిడ్డు పట్టిస్తారు.''

జనంలో మాటి మాటికీ నవ్వులు రేగుతున్నాయి.

''ఒక మనిషి ఒక పుస్తకం చదవాలని చేతిలోకి తీసుకున్నాడనుకోండీ. మొదటి వాక్యం అర్థమైతేనే రెండో వాక్యంలోకి వెళ్తాడు. మొదటి పేరా అర్థమైతేనే రెండో పేరాలోకి వెళ్తాడు. మొదటి పేజీ అర్థమైతేనే రెండోపేజీ లోకి వెళ్తాడు.

మంచినీళ్ళు తాగుతూ వుంటే అవి కడుపులోకెలా దిగిపోతాయో అలాగ పుస్తకం చదువుతూ వుంటే దాంట్లో విషయాలు మెదడులోకి వెళ్ళిపోతూ వుండాలి. అంతేగాని అర్థం కానిదాన్ని ఎంతసేపు చదవగలడు ఎవడైనా

అర్థం కాకపోడం అంటే పుస్తకంలో ఒక్క ముక్కా అర్థం కాదని కాదు. ఏవో కొన్ని ముక్కలు అర్థం గాకపోవు. అంతమాత్రం తోటే సంతృప్తి పడేటట్టయితే, ''భగవద్గీత''తో కూడా సంతృప్తి పడొచ్చు. అందులో కూడా కొన్ని ముక్కలు అర్థం గాకపోవు.

'ఎలా వున్న పుస్తకమైనా నేను హాయిగా చదివేస్తాను' అని ఎవరైనా అంటే, సరే, ఆయన మహానుభావుడూ! మహానుభావుల సంగతి కాదు నేను మాట్లాడేది. మామూలు వాళ్ళ సంగతి మామూలువాళ్ళు, అర్థం కాని పుస్తకాన్నీ అటకమీదకి గిరాటేస్తారు. కొన్నాళ్ళకి అటక కూడా నిండిపోతుందిగా అప్పుడు అటకంతా ఖాళీచేసి, ఆదివారం ఆదివారం వస్తారు చూడండీ పాత పేపర్ల

# జంటకవుల వాగ్విలాసం



ఆధునికాంధ్ర సాహిత్య చరిత్రలో అద్వితీయమైన స్థానం సంపాదించిన జంట తిరుపతి వేంకటకవులకూ, సమకాలికులైన రామకృష్ణ కవులకూ మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనేది ఆ రోజులలో. ఉభయ పక్షాల వాగ్వివాదాలు, కవిత, కృష్ణాపత్రికలలో ప్రముఖంగా సాగేవి. ఆంధ్రదేశంలోని సాహిత్యాభిమానులందరూ వారి పోట్లాటను విమర్శిస్తూనే, వాటిని ఆసక్తిగా చదివే వారు. వారు కారాలు, మిరియాలు నూరుకుంటుంటే మధ్య ఎన్నో చమత్కారాలు దొర్లేవి. ఇది అలాంటిదే.

అందాక, ఇందాక, ఎందాక వగైరా శబ్దాలలో 'దా' 'క'ల మధ్య అరసున్నా వుండాలనేది వ్యాకరణ నియమం. అయితే ఆ నియమాన్ని తిరుపతి వేంకట కవులు పాటించేవారు కాదు. ఆ లోపాన్ని ఎత్తి చూపుతూ- ''మీ రాకతో దయచేసి ఒక్క అరసున్నను వేయిం చండి'' అని రామకృష్ణ కవులు విమర్శనాత్మక సూచన చేశారు. (దాక అంటే పినంత అని కూడా అర్థం.)

కోసం, అదుగో, వాళ్ళ సంచుల్లోకి తోసేస్తారు. ఆఖరికి మన విప్లవం పాత పేపర్లాయన సంచిలోకి పోతుంది.''

ఒక్కసారి పగలబడి నవ్వారు జనం.

'నేనన్నది బొత్తిగా అతిశయంగా వుందని విప్లవకారులనుకుంటే, తమ పేపర్లు ఎంత మంది నిజంగా చదువుతున్నారూ, చందాలు కట్టిన వాళ్ళంతా చదువుతున్నారా, ఎంతమందికి ఎంతెంత అర్థమవుతోందీ' అనే విషయాల మీద సర్వే చేసుకోండి. ఒక ప్రశ్నా పత్రం లాంటిదాన్ని విడుదల చేసి ఎలాంటి జవాబులొస్తాయో చూసుకోండి. అయితే ఒక ఇబ్బంది వుంది. జనానికా ప్రశ్నా పత్రం అర్థం కావాలి ముందు.''

జనం మళ్ళీ పగలబడ్డారు.

జనం జడ్జీ అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నారని విప్లవకారులు గ్రహించారు. జడ్జీ చివాట్లకి వాళ్ళకేమీ కష్టం కలగలేదు గానీ, జనం నవ్వులు చూస్తోంటే వాళ్ళు చాలా కుంగిపోయారు. 'ఇన్నాళ్ళ నించీ జనానికి ఇంత కష్టం కలిగించామా' అనే ఆశ్చర్యంతో వాళ్ళు తెల్లబోతున్నారు.

జడ్జీ ధోరణి సీరియస్‌గా మారింది.

''అయ్యా! మీరు సమాజాన్ని మార్చదలుచుకుంటే ముందు పేపర్లు తిన్నగా రాయండి! ప్రజలకు కొత్త భావాలు అర్థమైతేనే కదా సమాజాన్ని మార్చేది వాళ్ళు ''రాతలో జరిగే తప్పులన్నిటికీ కారణం కొంత అజ్ఞానం అయితే, కొంత బాధ్యతారాహిత్యం'' అన్నాడు మావో, అజ్ఞానాన్ని క్షమించగలం, సరిదిద్దగలం గానీ, బాధ్యతారాహిత్యాన్ని శిక్షించవలసిందే'' అని జడ్జీ కొంచెం ఆగాడు.

''మీది అజ్ఞానం అని నేనుకోవటం లేదు. మీది బాధ్యతా రాహిత్యమే. ఇంతకు పూర్వం విప్లవాలు సాధించిన వాళ్ళెందరెందరో చెప్పిన విషయాలు మీరు నేర్చుకోకుండా వున్నారంటే, మీరీరకంగా కావాలనే వుంటున్నారు. మీ పత్రికల నించీ, పుస్తకాల నించీ కార్యకర్తలేం నేర్చుకుంటారు వాళ్ళు జనాలకేం నేర్పుతారు. ఇదంతా పెద్ద నాటకం! కుట్ర! నిజంగా కుట్ర ఇది! జనాలకు విప్లవం గురించి తెలియనివ్వరాదని ప్రతిజ్ఞలు తీసుకున్నారు మీరు! కుట్రలు పన్నారు మీరు! దీన్ని నేను సహించను. ఎంతమాత్రం సహించను.''

కోర్టు నిశ్శబ్దమైపోయింది.

జడ్జీ విప్లవకారుల్ని తలవాచేలా చివాట్లు పెట్టి వొదిలేస్తాడనుకుంటూ వుంటే, అనుకున్నది తారుమారయింది. ఆయన కోపం చూస్తే జనం కూడా విప్లవకారుల మీద కోపంతో వూగిపోయారు.

''భారతదేశానికి ఇంకా విప్లవం రాకపోవడానికి ఏకైక కారణం మీ రాతలేనని నేను గాఢంగా నమ్ముతున్నాను. మీ పత్రికలు చదవకపోతే ఎంతో, చదివినా అంతే.

చదివితే నష్టం! చదవపోతేనే లాభం! చదవకపోతే డబ్బులాభం! టైము లాభం!

ప్రజల డబ్బూ, టైమూ హరించి తిరిగి వారికేమీ ఇవ్వని మిమ్మల్ని నేను కఠినంగా శిక్షించదల్చుకున్నాను.

ఒక్కొక్కరికీ పదేసేళ్ళు కారాగార శిక్ష విధిస్తున్నాను. తెలిసిందా పదేసేళ్ళు!''

జనాల కరతాళ ధ్వనులతో కోర్టు హాలు మార్మోగిపోయింది.

పిచ్చికలు కంగారు పడిపోయి జడ్జీ కుర్చీ ఎక్కాయి. ''ఏవిటీ, వాళ్ళతో అలా చప్పట్లు కొట్టిస్తున్నావూ'' అని జడ్జీ కోటుని పొడిచి అడిగాయి.

జడ్జీ దీక్షగా మాట్లాడుతున్నాడు.

''అక్కడ- జైల్లో- పన్నులు కట్టలేక శిక్షలు పడ్డ పేద రైతులుంటారు. పొట్ట కూటికి దొంగతనాలు చేసిన నిరుపేదలుంటారు. నేనైతే అలాంటివాళ్ళకి శిక్షలు వెయ్యను గానీ, మా వాళ్ళింకా వున్నారుగా న్యాయ పీఠాల మీద వాళ్ళు పేద వాళ్ళకే శిక్షలు వేస్తారు. మీకు జైల్లో దొరికే వాళ్ళంతా పేదవాళ్ళే. అక్కడ తీరిగ్గా పేదవాళ్ళెలా మాట్లాడుకుంటారో పరిశీలిస్తారనే మిమ్మల్ని జైలుకి

## వేంకటకవి ముచ్చట

ఇది షుమారు అర్థ శతాబ్దం క్రితం జరిగిన ముచ్చట. తెలంగాణాలో పుట్టి పెరిగిన మచ్చా వేంకట కవిగారు సుప్రసిద్ధులు. ఒకసారి ఆయన ఇచ్ఛాపురం వెళ్ళారు. అక్కడ దర్భా వేంకట శాస్త్రి అనే పేరు గల డిప్యూటీ కలెక్టరు కవిగారికి తటస్థపడ్డారు. వీరిద్దరికి మధ్య కొద్దిపాటి పూర్వ పరిచయాలు వున్నందున డిప్యూటీ కలెక్టరు గారు ''ఏమోయ్! మచ్చా కవీ! ఎప్పుడు నీ రాక'' అని కొంచెం హోదాగా అన్నారు. అది విన్న మచ్చా వారు ''వచ్చి మూడు రోజులు అయిందోయ్ దర్భా శాస్త్రీ!'' అన్నారు. కలెక్టర్ గారు ఆ జవాబుకు బుజాలు తడుముకుని - ''అయ్యా!, తమరు అన్యథా భావించకండి. వయసున నాకంటె చిన్నవారని, మన పూర్వ పరిచయాన్ని పురస్కరించుకుని, అలా సంబోధించాను'' అని తెలియపర్చుకుంటుంటే వేంకట కవిగారు అందుకుని ''అయ్యయ్యో! ఎంతమాట! వేంకట శబ్దంపై నీకు అయిష్టత వుందని నేను మిమ్మల్ని అలా పిలిచాను. మీరు వేరేలా అనుకోకండి'' అని రెండోసారి కూడా చురకవేశారు.





## మధుర క్షణాలు

*ముళ్ళపూడి వెంకట రమణ గారికి మల్లాది రామకృష్ణశాస్త్రి గారంటే గురుభావం. మల్లాది వారికి ముళ్ళపూడి అంటే ఎనలేని వాత్సల్యం. ఒకసారి మల్లాది వారు రమణ గారింట రెండు రోజులు అతిథిగా వుండి వెళుతూ ''నీతో గడిపిన రెండు రోజులు రెండు క్షణాలుగా గడిచిపోయాయి'' అన్నారు. వారికి ఆతిథ్యం యిచ్చే అవకాశం లభించినందుకు మురిసిపోతున్న రమణ గారు ''పోనీ మరోక్షణం గడిపి వెళ్ళకూడదూ'' అన్నారు ప్రాధేయపూర్వకంగా.*

వెళ్ళమంటున్నాను. అక్కడ నేర్చుకోండి ప్రజల భాష. అంతేకాదు. జైల్లో విశ్రాంతిగా కూర్చుని పాత తెలుగు రచయితలందర్నీ చదవండి. భాష సరళంగా, సహజంగా ఎలా రాయాలో చెప్పిన వాళ్లందర్నీ చదవండి! మీకు కావలసిన పుస్తకాలన్నీ పోలీసులు మీకు సప్లయ్ చెయ్యాలని నేను జడ్జిమెంట్‌లో రాశాను.

కొంతకాలం మీరు శ్రద్ధగా కృషిచేసి, తెలుగు చక్కగా రాయడం నేర్చుకుని, ఒక్కొక్కరూ మూడేసి వ్యాసాలు రాయాలి. ఆ వ్యాసాలు విని జైల్లో పేదలు అవి చక్కగా అర్థమయ్యాయని ఒప్పుకుంటే మీరు బైటికి వొచ్చెయ్యొచ్చు. ఆ పని మీరు ఎంత తొందరగా చేస్తే అంత తొందరగా వొచ్చేస్తారు. ఇదంతా జడ్జిమెంటులో రాశాను.

మీ వ్యాసాలు నూటికి 99 మందికి అర్థమైతీరాలి! ఆ వొక్కణ్ణీ వొదిలేస్తాను. నూటికి 99 మందికి తలకాయలుంటాయని నా గాఢ విశ్వాసం.

మీరు జైలుకి వెళ్ళడం వల్ల బయట విప్లవం ఏదో కుంటుపడి పోతుందని గాభరా పడకండి. దాన్ని ఎప్పుడో కుంటిదాన్ని చేశారు మీరు. బయట మీరు చేసే ఘనకార్యాలేమీ లేవు.

అంత బాధ్యత వుంటే తొందరగా బైటికి వచ్చెయ్యండి.

మంచి కోరే వాళ్ళెప్పుడూ కఠినంగానూ, నిర్మొహమాటంగానూ ప్రవర్తిస్తారు. నా విమర్శలు అర్థం చేసుకుని మీ తప్పులు దిద్దుకోండి!

నేనింత చెప్పినా నా తీర్పు మీకు అన్యాయంగానే తోస్తోందా అలాగైతే పై కోర్టుకి పోయి అప్పీల్ చేసుకోండి. కానీ, అక్కడా మీకు శిక్ష తప్పదు.

''ఈ కుట్రకి కాదు, ఇంకో కుట్రకి! ప్రభుత్వం మీద కుట్రకి!''

విప్లవకారులు లోపల ఏమనుకుంటున్నారో వాళ్ళ ముఖ కవళికల వల్ల వాళ్ళ మనసులు జనానికర్థం కావడం లేదు- వాళ్ళ పుస్తకాల్లాగే!

జడ్జీ విప్లవకారులతో మాట్లాడ్డం అయ్యాక పోలీసుల వేపు తిరిగి- ''ఎందుకయ్యా విప్లవకారుల మీద కేసులూ పుస్తకాలు రాసి జనాన్ని రెచ్చగొట్టారా భలే జోకులేస్తారే మీరూ! ఏం పుస్తకాలయ్యా జనాన్ని రెచ్చగొట్టిందీ అసలా పుస్తకాలు అర్థమయ్యాయా జనానికి వాటిని చదివే పెట్టారా కేసూ భలే వాళ్ళేనే మీరు! లేనిపోని కేసు తెచ్చి ఆర్నెల్లు గొడవ గొడవ చేశారు'' అని మొహమంతా చిట్లించి తెగ విసుక్కున్నాడు.

పోలీసుల్ని విసుక్కుని జనంవేపు చూడబోతూ మధ్యలో మళ్ళీ విప్లవకారుల మీదకి దృష్టిపోయి- ''ఇంకా నించున్నారా వెళ్ళండి జైలుకి'' అని మండిపడుతూ ఒక గర్జన చేశాడు.

చప్పట్లతో కోర్టుహాలు మళ్ళీ మార్మోగింది.

గంట కిందటి దాకి విప్లవకారులకు అభిమానులుగా వున్న యువకులూ, విద్యార్థులూ ఆ చప్పట్లకి నాయకత్వం వహించారు.

''అంతే... అంతే'' అని జనం కేకలు!

''తెలుగు నేర్చుకోండి! పేపర్లు తెలుగులో రాయండి!'' అని కేకలు!



## విరసంలో సరసం

*ఒక మధ్యాహ్నం వేళ బందరులో మునిమాణిక్యం వారు హోటల్‌కు వెళ్ళి పెసరట్టు ఆర్డరు ఇచ్చి ఎదురు చూస్తూ కూర్చున్నారు. ఇంతలో అక్కడకు విశ్వనాథ వారు రావడం గమనించిన ముని మాణిక్యం ముసిముసిగా నవ్వుతూ ''రండి- ఇక్కడ కుర్చీ ఖాళీ వుంది'' అని పిలిచారు. ఆర్డర్ చేసిన పెసరట్టు తెచ్చి అప్పుడే బల్ల మీద పెట్టాడు సర్వరు. వెంటనే ఆ అట్టును చుట్టబెట్టి నోటికి పట్టించారు విశ్వనాథ. ఆవురావురుమంటూ కూర్చున్న మునిమాణిక్యం గారికి ఆ దృశ్యం చూడగానే కోపం వచ్చింది. ''ఏమిటయ్యా ఈ పని, నా కోసం తెచ్చిందే తినాలా నాకు ఆకలి మండిపోతోంది. ఇప్పుడు వెళ్ళి మళ్ళీ మూడు క్లాసులకు పాఠం చెప్పాలి'' అంటూ విసుగ్గా విరుచుకుపడ్డారు.*

*విశ్వనాథ తాపీగా అట్టు చుట్టను ఆరగిస్తూ ఏమి పట్టనట్టు ఆ బల్ల దగ్గరే నిలబడ్డారు. మళ్ళీ అందుకున్నారు మునిమాణిక్యం ''ఇన్ని ధర్మాలు వల్లిస్తారు, రాస్తారు... ఏమిటి లాభం ఆచరణ ముఖ్యం. అంత కావలిస్తే అడిగి తీసుకోవాలి... అంతే గాని...''*

*హోటల్‌లో అందరూ వింతగా గమనిస్తున్నారు. కవి సమ్రాట్ ఆరగింపు పూర్తి చేసి, మూతి తుడుచుకుని, మంచినీళ్ళు తాగి, మునిమాణిక్యం వంక ఓసారి తీక్షణంగా చూసి ''ఎందుకు అంత గాభరా పడతావూ నువ్వేదో సరసుడవనుకున్నా'' అంటూ చిల్లర తీసి ''ఓ హాస్యరస చక్రవర్తీ! ఇదుగో నీ ముక్కానీ'' అంటూ బల్లమీద పడేసి వెళ్ళారు.*